# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 8, నవంబర్ 2023 16 పేజీలు


## న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్**



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*
స్వేచ్ఛగా, న్యాయ బద్ధంగా ఓటు హక్కును వినియో గించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐడీవోసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటు హక్కు నమోదుపై సమావేశం నిర్వహించారు.

2లో..



## బహుజనుల 'ఓట్ల' కోసం పార్టీల.. కసరత్తు

2 పేజీలో...

### ఆత్మీయ సమ్మేళనాలంటూ కుల సంఘాలకు నజరానాలంటా..!

### ఎన్నికల్లో హామీల వర్షం.. ఆ తర్వాత కానరాని నేతలు...

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*
ఎన్నికలు వచ్చాయంటే గంప గుత్తగా కుల సంఘాల ఓట్ల కోసం పోటీ చేసే ప్రధాన పార్టీలు ప్రతిసారి కుల రాజకీయాలకు తెరలేపడం శరామాములే. సమాజంలో అత్యధిక శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల కోసం పార్టీల పాట్లు అంతా ఇంతా కాదు. ఆత్మీయ సమ్మేళనాల పేరా కుల సంఘాలకు గాలం వేస్తూ ఓట్లుదండుకొని గెలుపే లక్ష్యంగా పలు పార్టీల అభ్యర్థులు హామీల వర్షం కురిపిస్తూ ఆ తర్వాత గంప గుత్తగా ఓట్లు దండుకొని ఎన్నికల్లో గెలిచాక హామీలను విస్మరించడం పట్ల కుల సంఘాల నేతలు మండిపడుతున్నారు. అత్యధిక ఓట్ల శాతం ఉన్న బహుజన వర్గాలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాటలో ముందుండటమే కాకుండా అగ్రవర్ణాలకు ఓటు బ్యాంకుగా మారుతూ రాజ్యాధికారానినికి, అభివృద్ధికి, ఆర్థికంగా సైతం ఆమడ దూరంలో ఉంటున్నారు. కాగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే ఏ కులానికి సంబందించిన ఓట్లు ఉన్నాయో ఆయా బీసీ కులాల నేతలను తమ మాయమాటలు చెప్పి కుల సభ్యులందరిని కూడగట్టి తమకు గంపగుత్తగా ఓట్లు వేయించాలని అభ్యర్థులు కుల సంఘాల నేతలకు ప్యాకేజీలు ప్రకటిస్తూండటంతో ఆయా ప్యాకేజీలకు ఆకర్షితులైన కుల సంఘాల నేతలు తమ కులం ఓట్లు మీకే వేస్తామని నేతల వద్దే నజరానాలు తీసుకొని తమ కుల సంఘా బలాన్ని చూపిస్తూ అభ్యర్థుల నుండి మూటలు తీసుకోవడం కుల సభ్యులకు కుల భవనాలు కట్టిస్తామని హామీలు ఇవ్వడం, చేతి వృత్తుల వారికి సబ్సిడీల పేర రుణాలు అందిస్తామని చెప్పడం బడుగు బలహీణ

16లో..



2లో..

## బిఆర్ఎస్ గెలుపుకు బూత్ కన్వీనర్లు... కృషి చేయాలి

**మంత్రి సత్యవతి రాథోడ్**

*గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త*
ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు పార్టీ బూత్ కన్వీనర్లు కృషి చేయాలని రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ కోరారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీ బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులతో మంగళవారం గూడూరు శివారులోని మహేశ్వర గార్డెన్స్‌లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. పార్టీని కాపాడుకోవడంలో బూత్ కన్వీనర్లదే బృహత్తర భాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. కెసిఆర్ సిఎం కాకముందు గ్రామీణ ప్రాంతాల పరిస్థితి, ఆ తర్వాత అన్ని రకాలుగా అభివృద్ధి చెంది ఉన్న నేటి పరిస్థితి గురించి ప్రజలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోను గడపగడపకు తీసుకువెళ్లాలని, వారికి అన్ని విషయాలు తెలియజేయాలని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్, టిడిపిల పాలనలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన నష్టాలను వివరించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల

## ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావివ్వద్దు

16 పేజీలో...



**ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**

*ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :*
ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వొద్దని ములుగు జిల్లా గౌస్ ఆలం అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్

## జిల్లాలో ఏడు నామినేషన్లు... దాఖలు



**జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్‌సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :*
జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు జరగాల్సిన శాసనసభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు మంగళ వారం జిల్లా వ్యాప్తంగా 7నామినేషన్లు దాఖల య్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

## దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

2లో..



*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*
దివ్యాంగులు మరియు వయోవృద్ధులు ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.నవంబర్ 30న జరుగబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై దివ్యాంగులు మరియు వయోవృద్ధులు మరియు జిల్లాలోని వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు

# బహుజనుల ఓట్ల కోసం పార్టీల పాట్లు

మొదటి పేజీ తరువాయి :

వర్గాల ఓట్లను గంప గుత్తగా తమ బుట్టలో వేసుకోవడం అటుపిమ్మట నేతలు గాని గెలిచిన ఎమ్మెల్యేలు కాని తమను పట్టించుకోవడం లేదనే విమర్శలు బాహాటంగానే వినవస్తున్నాయి. కాగా ఈ సారి జరిగే ఎన్నికల్లో సైతం మళ్లి కుల ఓట్ల కోసం రాజకీయ పార్టీలు ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సమావేశాలు నిర్వహిస్తూ ఆయా కులాల ఓట్లు గుంజ డానికి పార్టీల అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా వరంగల్ పశ్చిమలో



గత రెండు పర్యాయాలుగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి ఎన్నికల వేల కుల సంఘాలకు హామీలు కురిపిస్తూ ఓట్లు వేయించు కున్నాక వాటిని విస్మరించడం నేతల వంతు అయితే ఇది షరామామూలే అన్నట్లు కుల సంఘాలు బహి రంగగానే చర్చించుకోవడం చర్చనీ యాంశంగా మారింది. కాగా అత్యధికంగా ఉన్న బహుజనుల ఓట్ల కోసం పార్టీలు పశ్చిమలో పార్టీలు కుల సంఘాలను ఆకట్టుకోవడానికి నానా తంటాలు పడుతున్నాయి. మరి ప్రతి సారిలాగే పార్టీల హామీల వలలో పడుతారో ఈ ఎన్నికల్లో మంచి అభ్యర్థిని ఎన్నుకుంటారో వేచి చూడాలి.

# బిఆర్ఎస్ గెలుపుకు బూత్ కన్వీనర్లు కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి :

సంక్షేమం కొరకు బిఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతున్న తీరు గురించి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వాటి ద్వారా పొందుతున్న లబ్ది గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రాష్ట్రానికి మళ్లీ కెసిఆర్‌ను సిఎంను చేసుకో వాల న్నారు. మానుకోట ఎమ్మెల్యేగా మూడో సారి శంకర్‌నాయక్‌ను గెలిపించు కుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందు తుందున్నారు. మాయ మాటలతో ఓట్ల కోసం వస్తున్న కాంగ్రెస్‌ను నిలదీ యాలన్నారు. ఆరు గ్యారంటీ పథకాల పేరుతో వస్తున్న ఆ పార్టీకి రాష్ట్రంలో గ్యారంటీ ఉందా అని ప్రశ్నించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ పదేళ్లలో మానుకోట అభివృద్దికి కృషి చేసానని, మరో మారు అవకాశం ఇస్త మరింత అభివృద్ది చేసి



చూపిస్తానన్నారు. ఈ సందర్భంగా ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పొనుగోడు సర్పంచ్ నలమాస వెంకన్నకు సమావేశంలో నివాళులర్పించి ఆయన ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, జెడ్పీ చైర్మన్ బిందు, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్ లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి 150 మంది మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు.

## న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి- కలెక్టర్

మొదటి పేజీ తరువాయి :



. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ఓటింగ్ జరగాలన్నారు. ఓట్ ఫర్ ష్యూర్ (నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను) అన్న నినాదంతో స్వీప్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలో ఉందో తెలుసుకోవచ్చని అన్నారు. హన్మకొండ జిల్లా ట్రేనీ కలెక్టర్ శ్రద్ద శుక్లా విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీయల్ మేనేజర్ హరిప్రసాద్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌యస్‌యస్‌పవోలు శ్రీదేవి, శ్రీనివాస్, మాస్టర్జి కళాశాల పీవో సూర్యనారాయణ, కాకతీయ విశ్వవిద్యాలయ పీవోలు కిట్స్, వరంగల్ గౌట్ పాలిటెక్నిక్, కేడీసీ పార్కల్ గవర్నమెంట్ డిగ్రీ వాగ్దేవి, ఎల్‌బి డిగ్రీ, పీజీ పింగిలి మహిళ కళాశాలలో నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలతో నాది కుటుంబ బంధం

### - ప్రతి పల్లె... నా సొంత ఊరే...

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రజలతో తనది రాజకీయ బంధం కాదని, కుటుంబ బంధం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. ర్యాలీ అనంతరం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నియోజక వర్గంలోని ప్రతి పల్లె నా సొంత ఊరే అన్నారు. ప్రజల ఆకాంక్షలు, జరగాలని, వేములవాడ నియోజక వర్గ ప్రజలు కోరుకుంటున్నారని అనానరు.

# అభివృద్ధి రావాలంటే కేసిఆర్ ప్రభుత్వం మళ్లీ రావాలి

**అభివృద్ధి చేస్తున్న పార్టీని ఆదరించండి**

**కాంగ్రెస్‌ను నమ్మితే కల్లోలమే**

**ఎమ్మెల్యేకు మద్దతుగా ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్**

**ఘనంగా గ్యార్మీ వేడుకలు**

**బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్**

వరంగల్ ప్రతినిధి, నవంబర్ 07, ప్రభాతవార్త

కాంగ్రెస్ నాయకులు అధికార దాహంతో తహతహలాడుతూ అడ్డదారుల్లో అధికారంలోకి రావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే మళ్లీ అల్లకల్లోలాలు సృష్టించి ప్రజలను ఆగం చేస్తారని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 25వ డివిజన్‌చౌర్బాలిలోని నోబెల్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్ ఆధ్వర్యంలో మైనార్టీ పెద్దలు ఏర్పాటు చేసిన గ్యార్మీ వేడకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎమ్మెల్యేకు మద్దతుగా ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ రైల్వేస్టేషన్ రోడ్డులోని సాయి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యేకు మద్దతు ప్రకటించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే నరేందర్, రాష్ట్రరైతు విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తమ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెలేనయ మాట్లాడుతూ ఒక పేదబిడ్డకి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే కలెక్టరేట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, బస్‌స్టేషన్, రోడ్లు, మోరీలు, 24 అంతస్తుల హాస్పిటల్, బస్తి దావఖాన, అండర్ గ్రౌండ్ ట్యాంక్ డక్ట్‌బండ్ అభివృద్ధి ఇలా ఎక్కడిక్కడ గొప్పగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇంత గొప్పగా చరిత్రలో తనకు ఇచ్చిన ఐదు సంవత్సరాల కాల వ్యవధిలో రెండు సంవత్సరాలు కరోనాలో పోయినా చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి చేశానని అన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు గులాబీ పార్టీకి అండగా ఉన్నారని, ఏదో జరిగిపోయినట్టు కాంగ్రెస్ నాయకులు పుకార్లు షికార్లు చేసినంత మాత్రాన బిఆర్ఎస్ నాయకత్వానికి ఏ ఒరిగేది లేదన్నారు



మైనార్టీలంతా ఏకమై ఒక్కటిగా రోజు కొన్ని వందల కుటుంబాలు తనకు మద్దతుగా సావేశాలు ఏర్పాటచేని తనను ఆశీర్వదిస్తున్నారని అన్నారు. జక్కలొద్దిలో తనమీద పూర్తి నమ్మకంతో 8వేల మంది తనకు మద్దతు తెలిపి పార్టీలో చేరారన్నారు. ప్రజల బాగు కోసం కమిట్మెంట్‌తో పని చేస్తున్నా అందుకే తనకు ప్రజలు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాణాలు చేస్తున్నారని అన్నారు. ఇపుడు వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పరకాల అవ్వగారిల్లు, వరంగల్ తూర్పు అత్తగారిల్లు అని మాట్లాడి వరంగల్ పోయి తప్పుచేశా అని మాట్లాడారు. వాళ్లు ఇపుడు ఏముఖం పెట్టుకుని వస్తున్నారని అన్నారు. ఐదు ఏండ్లు ఇక్కడ లేనోళ్లకు ప్రజలు ఎట్లా ఓటు వేస్తారని ప్రశ్నించారు. అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ సర్కారును గెలిపించాలని కోరారు. కరోనా కష్టకాలంలో ఇపుడు బిజెపి, కాంగ్రెస్ నుండి పోటీ చేసే వారు ప్రజలకు అందుబాటులో లేరని, తాను ప్రజల్లో ఉండి 25వేల మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి, రెమెడిసివర్ ఇంక్షన్లు, బెడ్స్ అందించానని తెలిపారు. ఇపుడు వస్తున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒకరు ఫాం హౌస్‌లో, ఒకరు ఫ్యాక్టరీలో ఉన్నారు తప్ప ప్రజల బాగోగులు చూడలేదన్నారు. అయినా వర్ధన్నపేట, వంచనగిరి వాళ్లకు మన గోస పట్టదన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి పరిస్థితులు తెలిసిన బిడ్డగా తనను



ఎన్నుకోవాలని కోరారు. ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ వారికి ఎల్లపుడూ అందుబాటులో సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నానని, ఇక ముందు కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం అయి అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి తనన అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రంలో వరంగల్ జిల్లా ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్స్ మరియు సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దలు, డీలర్లు, ఖాధీ బోర్డు చైర్మన్ మౌలానా, కార్పొరేటర్ శిరీష శ్రీమాన్, మైనార్టీ మతపెద్దలు, మైనార్టీ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు వాహనంలో నుండి రోడ్డుపై పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన నల్లబెల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మృతుని భార్య, పోలీసుల కథనం ప్రకారం దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన బరిగెల రామచంద్రు(52) తన నిత్య వృత్తిలో పనిలో భాగంగా బిల్డర్ క్రింద కూలి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రోజువారి మాదిరిగానే నల్లబెల్లి మండలంలోని శనిగరం గ్రామంలో కాంక్రెట్ మిల్లుతో తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో కాంక్రెట్ మిల్ ఓనర్ కొత్తగట్టు శివ తన బులెరో వాహనంలో నల్లబెల్లి మండల కేంద్రం మీదుగా వస్తుండగా అజాగ్రత్తగా వాహనం డోరు వేసి ఉండటంతో మండల కేంద్రంలోని మూల మలుపు వద్ద రామచంద్రు కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయం కాగా స్థానికులు, కాంక్రెట్ మిషన్ ఓనర్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి రైతులు పరీక్షించి తలకు తీవ్ర గాయం కావడంతో మృతిచెందాడని నిర్ధారించడంతో మృతుడి భార్య



వనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ పేర్కొన్నారు.

# దొంతి ప్రచారానికి జన నీరాజనాలు

**నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**

కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ప్రచారానికి జనం నీరాజ నాలు పలుకుతున్నారు. మంగళవారం మండలం లోని కొండసముద్రం, ఇప్పల్‌తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ గ్రామాల నుండి సుమారు 130 కుటుంబాలు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా దొంతి మాధవరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వస్తాం, వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్నారు. రెండు లక్షల పదహారువేల రూపాయలు బంగారు తల్లి పథకాన్ని కోత విధించి లక్ష రూపాయలు మాత్రమే ఇస్తుందన్నారు. సంపద కలిగిన తెలంగాణ రాష్ట్రంలో సంపదను పంచుకొని తింటూ ప్రజలను బిఆర్ఎస్ నాయకులు ఎండపెడుతున్నారన్నారు. దళితుడిని సీఎం చేస్తా.. మూడెకురాలు భూమి ఇస్తాం, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి బిఆర్ఎస్ మోసం చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకొని అవినీతి రహిత పాలనను కొనసాద్దామన్నీరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో వివిధ పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాతముగ్దుంపురం గ్రామం నుండి గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, క్లస్టర్ బాధ్యులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, ననుమాస కరుణాకర్, మేకల చిన్నస్వామిల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన జన్ను సాంబయ్య సాగర్, సతీష్, సదయ్య తదితరులు చేరారు. అలాగే చెన్నారావుపేట గ్రామంలో మంగ సదయ్య, రావుల తిరుపతిరెడ్డి, కాసుల వీరాచారి మరికొంత మంది టిఆర్ఎస్, బిజెపిల నుండి కాంగ్రెస్‌లో చేరారు. కాగా బోడమాణిక్యతండాలో బిజెపి అధ్యక్షుడు దంజ్యానాయక్, బిఆర్ఎస్ నాయకులు హుస్సేన్, కీమానాయక్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జిల్లా బ్లాక్, క్లస్టర్ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ది ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలో చేపట్టబోయే నర్సంపేట బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల ఎన్నికల ఇంచార్జి రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు అమీనాబాద్‌లో మంగళ వారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న మండలంలోని అమీనాబాద్ నుండి ఉప్పరపల్లి వరకు ఎన్నికల ప్రచారం ఉంటుందన్నారు. ఇందుకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. అలాగేఈ మార్గంలోని పార్టీ బాధ్యులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ క్లస్టర్ ఇంచార్జి కేతిడి వీరారెడ్డి, ఓడీసీఎంఎస్ రామస్వామి నాయక్, జడ్పిటిసి పత్తినాయక్, మండల రైతు కోఆర్డినేటర్ బుర్రి తిరుపతి, బాల్నె వెంకన్న, అమ్మరాజేష్, కడారి సాయిలు, జాటోతు స్వామి



నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లాపురం ఐలయ్య, దారావత్ రాములు, పల్లకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేశారు.. బ్రిడ్జి నిర్మాణం మరిచారు

**- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్**

**చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**

వట్టెవాగుపై హడావుడిగా శంకుస్థాపన చేశారు తప్పా బ్రిడ్జి నిర్మాణం మరిచారని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట గ్రామ సమీపంలోని పాఖాల వట్టెవాగును మంగళవారం సందర్శించారు. గత నెలలో పాఖాల వట్టెవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారన్నారు. కేవలం వాగువద్ద శిలపలకం కనిపిస్తుందని తప్పా పనులు మాత్రం జరగడం లేదన్నారు. కేవలం ఎన్నికల్లో ఓటమి భయంతోనే అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలు



ఇలాంటి మోసపూరిత పనులు చేస్తున్నారనర్నారు. కష్టాలు తొలగి రైతుల కళ నెరవేరుతుందని ఈ ప్రాంతంలోని ప్రజలకు కష్టాలు తీరుతాయని ఎన్నో మాటలు చెప్పారన్నారు. దీనిపై నర్సంపేట ఎమ్మెల్యే పట్టించుకోక పోవడం సరికాదన్నారు. ఇలాంటి మోసపూరిత హామీలను ప్రజలు నమ్మరన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన నేతలు తక్షణమే వంతెన నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. లేని పక్షంలో ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పాదన్నారు.

## నేరాలు-దారుణాలు

# శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో పూజలు



**దుగ్గొండి, నవంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరొకసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ తోటకూరి రాజు, నాయకులు, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, కత్తియాకాంబ్రం, అలువాల సమ్మిరెడ్డి, ఎలకంటి కుమారస్వామి, బీరం ప్రభాకర్‌రెడ్డి, తోటకూరి శ్రీనివాస్, భాస్కర్, దొనపాటి ఈశ్వర్‌రెడ్డి, దండు రాజు, కొలిపాక రమేష్, బురగాని వేణు, రొట్టె రాజేందర్, జొన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, గిన్నె భాస్కర్, తోటకూరి సాంబయ్య, కొక్కుల మొగిలి, కత్తి రమేష్, మామునూరి విజ్ఞేష్, ఒద్దుల చిన్న సాంబయ్యరెడ్డి, గంగాడి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**రాయపర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మెరుగు వెంకటేశ్వర్లు మంగళవారం అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# అర్థశాస్త్రంలో లక్ష్మీనారాయణకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 7 ప్రభాతవార్త :**

కేయూ అర్థశాస్త్ర విభాగంలో పరిశోధకుడు ఆడెపు లక్ష్మీనారాయణకు డాక్టరేట్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ప్రకటించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ గల్ఫ్ మైగ్రేషన్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఎకానమీ ది కేస్ ఆఫ్ తెలంగాణ రీజియన్ అనే అంశంపై ఆచార్య బి.సురేష్‌లాల్ పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేశారు. డాక్టర్ లక్ష్మీనారాయణను పరిశోధకులు, డాక్టర్ ఆర్.ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ఎం.ఐలేష్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.



# పథకాలు కేంద్రానివి.. సోకు రాష్ట్ర ప్రభుత్వానిది..

-బిజేపి అభ్యర్థి డాక్టర్ కీర్తిరెడ్డి

-మహిళా అభ్యర్థిగా ఆశీర్వదించండి..

-ప్రజాసేవ కోసం పునరంకితమవుతా

**చిట్యాల, నవంబర్ 7, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తూ గొప్పలు చెప్పుకుంటుందని, సోమ్ము ఒకరిది..సోకు మరొకరిది అన్న చందంగా తయారైందని బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని దూతుపల్లి, లక్ష్మీపురం తండా, పాసిగడ్డ తండా, కొత్తపేట గ్రామాలలో పర్యటించి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమం సందర్భంగా మహిళా ఓటర్లు అత్యధిక సంఖ్యలో హాజరై కీర్తిరెడ్డికి స్వాగతం పలికారు. ఈసందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని దోచుకుంటుందని ఆరోపించారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, ఎరువులను సబ్సిడీ ధరలకు అందిస్తుంది కేంద్ర ప్రభుత్వమని గుర్తు చేశారు. నిరుపేదలందరికీ ఉచితంగా రేషన్ బియ్యాన్ని అందిస్తుంది ప్రధానమంత్రి మోడీ అని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోడీ సడక్ యోజన పథకం ద్వారా ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాలలో ఎల్ఈడి లైట్ల ద్వారా వెలుగులు నింపి, పారిశుద్ధ్య కార్యక్రమాలను స్వచ్ఛభారత్ పథకం ద్వారా అమలు చేస్తుందని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్‌తోనే రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి



చెందుతుందని పేర్కొన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, జిల్లా, మండల నాయకులు మూర్తల రాజేందర్, కుమారస్వామి, మైదం శ్రీకాంత్, సాదా సదానందం, శ్రీహరి, సురేష్, మాచర్ల రఘు, మహేష్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి, ఉడుత వనక్క, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజేపి బహిరంగ సభను విజయవంతం చేయాలి

-మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్

**చిట్యాల, నవంబర్ 7, ప్రభాతవార్త**



బిజేపి జిల్లా స్థాయి బహిరంగ సభను బుధవారం నిర్వహించడం జరుగుతుందని, బహిరంగ సభను బిజేపి శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. బహిరంగ సభకు బిజేపి అగ్రనేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజర వుతున్నట్లు తెలిపారు. తొలుత బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని, అనంతరం జరిగే బహిరంగ సభలో ఎమ్మెల్యేఈటల రాజేందర్ హాజరై ప్రసంగించ నున్నట్లు చెప్పారు. బిజేపి బూత్ స్థాయి నాయకులు నుండి మండల అను బంధ సంఘాల నాయ కులు, కార్యకర్తలు, అబి . మానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ములుగు బరిలో ప్రహ్లాద్

కమలం నేతల్లో జోష్

ప్రహ్లాద్ వర్గీయులలో హర్షం



**ఏటూర్‌నాగారం, నవంబర్ 07, ప్రభాతవార్త:**

తెలంగాణ శాసన సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తమ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి నాల్గవ జాబితాను 12 మందితో విడుదల చేసింది. అందులో ములుగు నియోజకవర్గ బరిలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డా. అజ్మీర ప్రహ్లాద్ పేరును ప్రకటిచండంతో ్మలం శ్రేణులలో జోష్ పెరిగింది. కీ॥ శే॥, మాజీ మంత్రి అజ్మీర చందులాల్ తనయుడిగా ములుగు నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక క్యాడర్‌ను ఏర్పరుచుకొని నియోజకవర్గ ప్రజలతో తత్స ంబంధాలు కలిగిన వ్యక్తి, సుపరిచితుడు ప్రహ్లాద్ అని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రహ్లాద్‌కు టికెట్టు కేటాయిం చడంతో ఆ వర్గీయులు, బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసు_న్నారు. ఏది ఏమైనా బీజేపీ నాయకులు కలిసి కట్టుగా పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లగలిగితే కలిసొచ్చే అవ కాశం ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్ నాడి ఎలా ఉంటుందో, కమలం వికశిస్తుందో వేచి చూడాల్సి ందే.

## బిఆర్ఎస్ పాలనలో సంక్షేమం,అభివృద్ధి

-ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి

**పరకాల, నవంబర్ 7, ప్రభాతవార్త**

పదేండ్ల ప్రస్థానంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలని,మా బలం,బలగం నియోజకవర్గ ప్రజలేనని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి అన్నారు.మంగళవారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపించారు.మహిళలు మంగళహార తులతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి వాహన తనిఖీ

**నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త**



మండలంలోని బోల్లోని పల్లి జాతీయ రహదారిపై ఎన్నికల నేపథ్యంలో ఏర్పా టు చేసిన చెక్‌పోస్టు సమీ పంలో మంగళవారం ఎమ్మె ల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి వాహనాన్ని స్థానిక పోలీసులు, బిఎస్ఎఫన సిబ్బంది తనిఖీ చేశారు. జాతీయ రహదారిపై అటుగా వెళుతున్నా ఆయన వాహనాన్ని ఎన్నికల అధికారుల ఆదేశానుసారం తనిఖీ చేయడంతో పాటు క్షున్నంగా పరిశీలించినట్లు స్థానిక ఎస్ఐ, ఇరిగేషన్ ఏఇ, సిబ్బంది పేర్కొన్నారు.

## దర్గా వద్ద గ్యార్మీ ఉత్సవం!




**పరకాల, నవంబర్ 7, ప్రభాతవార్త**

శాయంపేట మండలం గోవిందాపూర్ శివారు వాహేద్ నగర్‌లోని దర్గా వద్ద సోమవారం రాత్రి గ్యార్మీ ఉత్సవం జరిగింది.ప్రజాప్రతినిధులు, నాయకులు చుట్టుపక్కల ప్రాంతవాసులు పాల్గొన్నారు.ఇక్కడ వెలిసిన హజరత్ సూఫీషా మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ ఘత్తొరి ఖాద్రి అజ్మీర దర్గా చెంత ప్రతి ఏటా గ్యార్మీ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ.దర్గా పీఠాధిపతి సోఫీ మహమ్మద్ ఖాజా ఖరిదొద్దిన్ ఖాద్రి ఆధ్వర్యంలో గ్యార్మీ జెండా ప్రతిష్టాపనతో ఉత్సవం ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి వంశీయులు గౌసోద్దీన్ఖాద్రీ, షుజోద్దిన్, జియాఒద్దిన్, జాఫర్, ఇమాం అజిదోద్దిన్ ఖాద్రి, నయీం, పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్ రెడ్డి, కౌన్సిలర్లు మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, బండ రాణి సదానందం గౌడ్, శనిగరపు రజిని నవీన్, గొర్రె స్రవంతి రాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శీను తదితరులు పాల్గొన్నారు.




## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

-చిట్యాల సిఐ వేణు చందర్

-చిట్యాలలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**చిట్యాల, నవంబర్ 7, ప్రభాతవార్త**

ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని చిట్యాల సిఐ వేణు చందర్ పిలుపునిచ్చారు. ఈమేరకు మండలకేంద్రంలోని పలు కూడళ్ల గుండా పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సిఆర్‌పిఎఫ్, సివిల్ పోలీసులు ఫ్లాగ్‌మార్చ్‌లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచ ీనీయ సంఘటనలు చోటు చేసుకున్న బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో నూరుశాతం ఓటింగ్ జరిగేలా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. కార్యక్ర మంలో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల ఎస్ఐలు జే.రమేష్ ఎండి శాఖన్, శ్రీధర్, గట్ల సుధాకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూడైస్ ప్లస్ డాటాను వంద శాతన పూర్తి చేయాలి

**చిట్యాల, నవంబర్ 7, ప్రభాతవార్త**



యూడైస్ ప్లస్ డాటా ఎంట్రీని నూరుశాతం పూర్తి చేయాలని సెక్టోరి యల్ జిల్లా అధికారి రాజగోపాల్, ఏఎస్ఎ కరుణాకర్‌లు అన్నారు. మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, ఎంఆర్సీ, కాకతీయ హైస్కూల్‌లను వారు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల వివరాలను ఆధార్‌నంబర్లతో అనుసంధానం చేయాలని, విద్యార్థులకు తమ బోధనను అందించాలని ఆదేశించారు. వారివెంట టెక్నికల్ ఫర్సన్ మహేందర్ రెడ్డి, డిఈఓ కార్యాలయ సిబ్బంది కిషన్ రెడ్డి, సిఆర్‌సి రాజు, ప్రిన్సిపల్ గోల్కొండ భిక్షపతి, కరస్పాండెంట్ రాజమహమ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

**మహాముత్తారం, నవంబర్ 7, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేపట్టారు. అనంతరం ఆరు గ్యారంటీలపూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగమళ్ల శారధ-దుర్గయ్య, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, నాయకులు తాటి లచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాపు, బైరవేణి లక్ష్మయ్య, అశోక్, ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# అందరివాడు వినయ్ భాస్కర్



-భారీ మెజార్టీతో

గెలిపిస్తేనే మంత్రి అవుతాడు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

హనుమకొండలోని న్యూశాయంపేట సమీపంలో రజక భవనంలో రజక సంఘం మరియు సెలూన్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాగా శాసనమండలి సభ్యుడు బసంవరాజు సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి వినయ్ భాస్కర్ ఎంతగానో సేవ చేశాడని, అదేవిధంగా సెలూన్ అసోసియేషన్ కూడా 600 గజాలు ఇప్పించిన ఘనత వినయ్ భాస్కర్‌కు దక్కుతుందన్నారు. విస్తృతంగా ప్రచారం చేసి వినయ్ భాస్కర్‌కు ఎక్కువ ఓట్లు పడేలా చూడాల్సి న భాద్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంతమంది వచ్చి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌కు మద్దతె తెలపడం ఆనందంగా ఉందని, అందరి ఆశీ ర్వాదం, సహకారంతో భారీ మెజార్టీతో గెలిపిం చాలని అన్నారు. మాజీ కార్పొరేటర్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో సన్నిహిత సంబంధం ఉందని, ప్రతి ఇంటిలోని వ్యక్తులు మాకు తెలుసని అన్నారు. కార్యక్ర మంలో డాక్టర్ మధు చందర్, సభాధ్యక్షత వహించగా, కార్పొరేటర్లు చీకటి శారదఆనంద్, నెక్కొండ కవిత కిషన్, మాజీ కార్పొరేటర్లు శివశంకర్, జోరిక రమేష్, నాయకులు సురేష్, గూడెల్లి రామచంద్రం, సమ్మయ్య, అంకయ్య, రాజు, సూర్య, ప్రకాష్, రామస్వామి, సాంబయ్య, రమేష్, కృష్ణ, వేణు, నరేందర్, దుబ్బాకుల సారయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన రావు పద్మ



ప్రభాతవార్త- బాలసముద్రం:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానానికి బిజెపి ఎమ్మె ల్యే అభ్యర్థిగా నామి నేషన్ దాఖలు చేసిన రావు పద్మ. మంగళ వారం హను మకొండలోని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఎల్. రమేష్‌కు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. రావు పద్మ వెంట మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు, జిల్లా ప్రధాన కారయదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్ ఉన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



పర్వతగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం పదవ తరగతి మిత్రులు చేశారు. మంగళవారం మిత్రుడు కీర్తిశేషులు జయాకర్ సీమమణి మరియు తల్లిదండ్రులకు మిత్రులు సేకరించిన అమౌంట్ సంబంధించిన 2 లక్షల ఎల్ఐసి బాండ్ జయాకర్ సతీమణికి అందించారు. ఈ కార్యక్రమంలో జయాకర్ స్నేహితులు (1996 -97) విశ్వ భారతి హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి మిత్రుడికి పేరుపేరునా కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పీహెచ్‌సీని సందర్శించిన డిస్ట్రిక్ట్ పిఓ



పర్వతగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి పిహెచ్సీని డిస్ట్రిక్ పిఒ(ఎంహెచ్ఎన్) మంగళవారం సందర్శించారు. న్యూట్రిషన్ కిట్లను సరుకులు మాయమైన సంఘటనలో ఎంక్వయిరీ నిర్వహించారు. సంఘటనకు బాధ్యులైన సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆరూరి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



పర్వతగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త

పర్వతగిరి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మంగళవారం అన్ని గ్రామాల పార్టీ సమన్వయ కర్తలతో వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ అబ్జర్వర్ కరిమిళ్ళ బాబురావు మీటింగ్ నిర్వహించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రచార కార్యక్రమం ఉందని, ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుమార్, ఎంపిపి కమల, జడ్పిటిసి సింగులాల్, వైస్ ఎంపిపి రాజేశ్వర్‌రావు, మాజీ జడ్పిటిసి రాములు, నాయకులు, కొయ్యల రాజు, ఏకాంతం, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 11న జరిగే మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయండి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 7 ప్రభాతవార్త :

ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వలన మాదిగ దాని ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని సాంఘిక సంక్షేమ విద్య, వైద్య ఆర్థిక రంగాలలో మాదిగ మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఆచార్య తాళ్లపల్లి మనోహర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం కేయూలో మానవీయ శాస్త్ర భవనం సెమినార్ హాల్‌లో మాదిగ టీచర్స్ ఫెడరేషన్‌రాష్ట్ర కన్వీనర్ సంకినేని వెంకట్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా



ప్రొ. తాళ్లపల్లి మనోహర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభకు ప్రొఫెసర్లు, మేధావులు, మాదిగ ఉద్యోగస్తులు, విద్యార్థులు, ఉపకులాల విద్యార్థులు సమాజంలో ఎస్సీ వర్గీకరనకు న్యాయ బద్దమైన పోరాటానికి సంఘీబావం ప్రకటిస్తున్న ప్రతీ ఒక్కరు సభను విజయవంతం చేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి భవిష్యత్ కోసం ప్రతీ యూనివర్శిటీ నుంచి పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. సమావేశంలో ప్రొ. కనకరత్నం, ప్రొ. రాజ్‌కుమార్, ప్రొ. శ్రీనివాస్, డా. జులా సత్యం, ఒంటేరు రవీందర్, రమేష్, భిక్షపతి, లింగయ్య, సంజీవ్, మోహన్, చంద్రమౌళి, నాగేవ్వర్, ప్రవీణ్, రవీందర్, కుమార్, సుధాకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు బొడ్డు దయాకర్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి, వడ్డేపల్లి మధుకర్, మంద వీరస్వామి, కుమ్మరి శ్రీనాథ్ పాల్గొన్నారు.

## పరకాల బిజెపి అభ్యర్థిగా డాక్టర్ కాళి ప్రసాద్‌రావు నామినేషన్ దాఖలు



పరకాల, నవంబర్ 7, ప్రభాతవార్త

పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు నామినేషన్ వేశారు. మంగళవారం వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పరకాల ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌కు మొదటి సెట్ నామినేషన్ సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరకాలలో పుట్టి పెరిగిన బిడ్డగా మీ అందరికీ ముందుకు వస్తున్నానని, ఒక బీసీ బిడ్డగా బిజెపి నుండి పోటీ చేస్తున్నానని, ఇద్దరు బడా కాంట్రాక్టర్లను ఢీ కొనాలంటే మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. పరకాలకు సేవ చేసే లక్ష్యంతో ముందుకు వస్తున్నాను. ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంత్ లాల్, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పరకాల పట్టణం ప్రదాన కార్యదరుశలు గాజుల నిరంజన్, కుక్కల విజయకుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, పిట్ట కిసోర్, సిరంగి మధు, బలభద్ర రాజు, బండారు కృష్ణ, బీజేవైఎం నాయకులు బాలాజీ మురళి కృష్ణ, నార్లపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ బండ రవీందర్, మాజీ వార్డు సభ్యులు దార్న నారాయణ దాసు, నఆనుగుల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థుల ప్రతిభ



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 7 ప్రభాతవార్త :

హైదరాబాద్‌లో 27అక్టోబరు నుంచి ఐదవ తేదీ నవంబరు వరకు నిర్వహించిన ఎన్‌సీసీ ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ పోటీలలో సంస్కృతిక విభాగంలో వరంగల్ గ్రూప్ ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొని ఓవరాల్ ఛాంపియన్ షిప్‌గెలుచుకున్నారని, ఈ పోటీలలో ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు 19మంది పాల్గొని ప్రతిభ కనబరిచి మొదటిస్థానం సాధించారని కేయూ ఉపకులపతి ఆచార్య టి. రమేష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపకులపతి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీగా ప్రొ. శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 7 ప్రభాతవార్త :

కేయూ స్పోర్ట్స్ బోర్డు నూతన కార్యదర్శిగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మానవ వనరుల విభాగం ఆచార్యులు ఆచార్య పి. శ్రీనివాసరావు ప్రొఫెసర్ టి. సవితా జ్యోత్న్న నుంచి బాధ్యతలు స్వీకరించారు. ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియచేశారు. తనవంతు బాధ్యతగా విశ్వవిద్యాలయ క్రీడాభివృద్ధికి కృషిచేస్తానని తెలియచేశారు. ఆచార్య శ్రీనివాసరావును పలువురు అధ్యాపకులు, బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ కుల సంఘాల నాయకులు

**నెక్కొండ, నవంబర్ 7, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం పట్టణ కేంద్రానికి చెందిన వివిధ కుల సంఘాల నాయకులను భారీ స్థాయిలో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన యాదవ కుల సభ్యులు మున్నూరు కాపు కుల సభ్యులు,గౌడ సంఘ కుల సభ్యులు,దళిత కుల సభ్యులు యువకులు దాదాపు 150 కుటుంబాలు మంగళవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**యాదవ కులస్తులు..**

నెక్కొండ పట్టణ యాదవ సంఘం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బొమ్మరమైన రమేష్, యాదవ్, పెదకాసు మల్లయ్య, కదారి కుమారస్వామి, బండారి ఐలయ్య, రేగుల కుమార్, తోకల కుమారస్వామి, రాపాక వీరయ్య, కొట్టం సూరయ్య, దొంగల ఐలయ్య, జమ్ముల వీరయ్య, బండారి రాజు, బండారి రవి, బండారి వెంకటాద్రి, జనక జువ్వ, సమ్మయ్య బండి ఐలయ్య , చిన్ని, బొమ్మిబేతిల్లి మహేష్, గంద్రకోటి ఐలయ్య, రాపాక కట్టయ్య, బొమ్మరబోయిన కిరణ్, కదారి ఓదెలు, కెందావుల వీరన్న, కట్టయ్య, దానబోయిన వీరస్వామి వీరన్న

**మున్నూరు కాపు కుల సభ్యులు..**

బైరి రాజాలు, బుచ్చి రాములు, గోలి భిక్షపతి, దేవులపల్లి భిక్షపతి, బైరు సుధాకర్

**గౌడ కుల సభ్యులు..**

తాళ్లపెల్లి చెన్నాకేశవులు, పంజాలి భిక్షపతి, కక్కెర్ల యాదగిరి, తాళ్లపల్లి భాస్కర్, బోరగాని కొమురయ్య, వీరగోని ప్రశాంత్, ఉద్దగుల



సుధాకర్, కదురు రాము, బూరుగు కొమురయ్య, మారగోని యాదగిరి, ఏ కురమూసిన సారయ్య, దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి రావకొండ రఘు, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్ల సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి ఎన్నికల ప్రచారం

**నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నర్సంపేట మండలం కొండ సముద్రం తండా, ఇప్పల తండా గ్రామాలలో ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన దొంతి మాధవ రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. నర్సం పేట మండలం కొండ సముద్రం తండా, ఇప్పలతండా గ్రామాల నుండి సుమారు 130 కుటుంబాలు బిఆర్ఎస్, బిజెపి,ఆ పార్టీ రాజీ నామా చేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా దొంతి మాధవరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 3న కాంగ్రెస్



ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు.6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వస్తాం,100 రోజుల్లో అమలు చేస్తామని అన్నారు.బిఆర్ఎస్ పాలకులది వంకర బుద్ధి రైతులకు లక్ష రుణమాఫీ అమలు చేస్తామని అన్నారు రాజకీయంగా ఎన్ని వత్తిడిలు వచ్చిన మీ వెంటనే ఉంటామని నాకు మద్దతుగా నిలుస్తూ వస్తున్న నా నర్సంపేట రూరల్ మండల ప్రజలకు గిరిజనులకు రుణపడి ఉంటాన న్నారు.మీ ఆశీస్సులు ప్రేమను పొందిన నేను అదృష్టవంతుడిని.ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగాలు, కొత్త రోడ్లు,ఆసరాలు మనకు రావాలి కదా. ఇక్కడ తిరిగితే అవి రావు,ఎక్కడ తిరిగితే అవి మనకు సాంక్షన్ అవుతాయో అక్కడికి వెళ్లాలి. హాత్ సే హాత్ జోడో యాత్రతో ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు విన్నాను జోడో యాత్ర ద్వారా 6 నెలలె నియోజకవర్గ వ్యాప్తంగా తిరిగాను.పాదయాత్ర ద్వారా ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు విన్నాను అన్నారు.ఆ సమస్యల పరిష్కారం కొరకు కాంగ్రెస్ పార్టీగా 6 గ్యారంటీలు తీసుకువచ్చామని అన్నారు.కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు అన్ని పార్టీల వారికి అందిస్తాం.బిఆర్ఎస్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్‌కు కుంచిత మనస్తత్వం ,సంకుచిత స్వభావం లేదు.కాంగ్రెస్ విశాల హృదయం కలిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## బిజెపి అనుకూల శక్తులను ఓడించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య**




**నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**

నవంబర్ 30వ తేదిన జరిగే శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అనుకూల శక్తులను ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను బలపరచడం కోసం సిపిఎం నిర్ణయం తీసుకుంటుందని సిపిఎం ఆలోచనని ప్రజలందరు బలపర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నర్సంపేట పట్టణ కమిటీ విస్తృత స్థాయి సమావేశం జిల్లా కమిటీసభ్యులు అనంతగిరి రవి అధ్యక్షతన జరిగింది. ఈ దేశంలో ప్రజలు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి బ్యాంకింగ్, బిఎస్ఎన్ఎల్ విమానయాన రైల్వేలను బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పచెప్పడం కోసం ప్రైవేటీకరణ చేయడా నికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుందని అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తంగా కారుచౌకగా ఆదాని కంపెనీకి అప్పచెప్తోందని అలాగే దేశంలో మతాన్ని కేంద్రం చేసుకొని మత విద్వేషాలను రగలిస్తూ తన పరిపాలన కొనసాగించుకోవడం కోసం మతక ల్లోలాలను సృష్టిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, జగన్నాథం, కార్తిక్, కలకోటి అనిల్, ఎండి. పరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, ఇంద్ర, విలియం కేరి, లక్ష్మి, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వాదాన్ని బలపర్చండి

**- బిఎస్పి అభ్యర్థి మదన్‌కుమార్**

**నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**



ఎన్నో సంవత్సరాల నుంచి వెనుకబాటుతనంతో కొట్టుమిట్టాడుతున్న బహుజన వాదాన్ని బలపరిచి రాజ్యాధికారాన్ని తీసుకొస్తేనే వెనుకబడిన జాతులు అభివృద్ధి చెందుతాయని బిఎస్పి పార్టీ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మదన్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ మండల స్థాయి ఇంచార్జిలు, ముఖ్య కార్యకర్తలు, ఎన్నికల కోఆర్డినేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు కష్టపడి బహుజన వాదాన్ని ముందుకు తసుకెళ్లాలని వచ్చే ఎన్నికల్లో ధర్మమే గెలుస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో రెడ్డిల ఆదిపత్యమే కొనసాగుతుందని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలు ఏకమైన రాజ్యాధికారం కోసం కొట్లాడాలని ఇందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎంతో ఆశయంతో ముందుకు పోతున్నాడని బిఎస్పి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మేధావులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఒంటరి రాములు, నియోజకవర్గ అధ్యక్షులు బుర్రి సాగర్, జిల్లా నాయకులు గజ్జి దయాకర్, మాసాని రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ స్వప్న, ప్రసంగి పాల్గొన్నారు.

## టిఎస్‌యూటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా రవూఫ్

**నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త**



టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా మండలంలోని రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హింది బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు సయ్యద్ అబ్దుల్‌రవూఫ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్ పేర్కొన్నారు. తనపై నమ్మకంతో తన ఎన్నికకు కారణమైన ఆ సంఘం తోటి ఉపాధ్య యులకు, రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సంపేట వార్త



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటిసి



**నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని మేడ పల్లి గ్రామ మాజీ ఎంపిటిసి పాడియ బద్రు నాయక్ తల్లి పంతులు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని స్థానిక జడ్పీటిసి, జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పరామర్శించడంతో పాటు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. వీరి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పిఏసిఎస్ చైర్మన్, ఎలక్షన్ మండల కన్వీనర్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నర్సంపేట మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించాలి

**నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త**



విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, ఆయా రంగాల్లో రాణించాలని నల్లబెల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.వాసంతి పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలలో కళాఉత్సవాన్ని పురస్కరించుకొని 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యనభ్యాసించే విద్యార్థులు జానపద, పాఠలు, ఇన్‌స్ట్రుమెంటల్, మ్యూజిక్, క్లాసికల్ డ్యాన్స్, జానపదనృత్యాలు, విజువల్ ఆర్ట్స్, విజువల్ గేమ్స్‌పై పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గుర్తించి జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ పోటీలలో రాణించిన విద్యార్థులను ఆమె అభినందించారు. ప్రతి విద్యార్థి విద్యనభ్యాసించడంతో పాటు లక్ష్య సాధన కోసం కృషి చేస్తూ ఆయా రంగాల్లో రాణించాలని దీంతో నేటి విద్యార్థుల భవిష్యత్తుకు రేపటి ఎదుగుదలకు దిక్సూచిగా దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.సంతోష్‌కుమార్, భద్రినాద్, ఎంఆర్సీ సిబ్బంది, విజయ్‌కుమార్, భిక్షపతి, సంధ్య, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై దుష్ప్రచారం చేయడం తగదు

**- డివిజన్ అధ్యక్షుడు సురేష్**

**చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేయడం తగదని బిఆర్ఎస్ ఎస్సీసెల్ డివిజన్ అధ్యక్షుడు కల్లెపెల్లి సురేష్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నమిండ్ల స్వామి అధ్యక్షతన దళిత నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. అ ఈ సమావేశంలో డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు కోట డేవిడ్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆరెల్లి బాబు, జిల్లా అధ్యక్షుడు మైసి శోభన్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు, మార్కెట్ డైరెక్టర్ కుమారస్వామి, నెక్కొండ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఈదునూరి రమేష్, రాజ్‌కుమార్, టేకుల స్వామి, కడగండ్ల యాకయ్య, నర్మెట్ట సాంబయ్య, పసునూరి యాకుబ్, కొమ్ముల బాలజోజి తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## బిజెపి ములుగు అభ్యర్థిగా డా. అజ్మీర ప్రహ్లాద్

ఎట్టకేలకు వీడిన సస్పెన్స్
ఈ నెల 9 న నామినేషన్



**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
ములుగు నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా డా. అజ్మీర ప్రహ్లాద్ ను ఎట్టకేలకు బిజెపి పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. మాజీ మంత్రి స్వర్గీయ అజ్మీర చందూలాల్ కుమారుడు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేసిన ఆయన ఇటీవల బిఆర్ఎస్ పార్టీని విడిచి తన అనుచరులతో బిజెపిలో చేరారు. అందరు అనుకున్నట్లుగానే ప్రహ్లాద్‌కు బిజెపి ములుగు టికెట్ కేటాయించారు. వృత్తిరీత్య డాక్టరుగా ప్రజలకు సేవలందించిన డా. ప్రహ్లాద్ బిఆర్ఎస్‌లో సైతం కీలకంగా వ్యవహరించారు. తన తండ్రి మంత్రిగా పనిచేసిన సమయంలో ఆయనతో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు ఎంతో సూపరిచితుడు. ఈ క్రమంలో ఆలస్యంగా నైనా బిజెపి అధిష్ఠానం ఆయనను ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. ఆయన అభ్యర్థిత్వం ప్రకటించడంతో బిజెపి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అయితే ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులను ముందుగా ప్రకటించడంతో వారు ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఆలస్యమైనా డా. ప్రహ్లాద్‌ను ప్రకటించడంతో ఆయనను ఎలాగైనా గెలిపించుకుతీరుతామని బిజెపి పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఈ నెల 9 న డా. అజ్మీర ప్రహ్లాద్ బిజెపి ములుగు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు బిజెపి పార్టీ శ్రేణులు తెలిపాయి.

## ములుగు లో బిజెపి సంబరాలు



**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
ములుగు బిజెపి అభ్యర్థిత్వం ప్రకటించడం పట్ల ములుగు జిల్లా కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ములుగు పట్టణంలోని జాతీయ రహదారిపైన బిజెపి నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరిపారు. ఈ సందర్భ ంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి ప్రహ్లాద్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిని

మర్యాదపూర్వకంగా కలిసి పోలు రాజు

**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌ను, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి రామినేని శ్రీనివాస్‌రావును టీఎన్జీవోస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్ రావు, జిల్లా కోశాధికారి భూక్య లాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో పలువురు టీఎన్జీవోస్ ములుగు జిల్లా నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడి చైతన్య మహిళా వింగ్ ప్రెసిడెంట్, ములుగు యూనిట్ అధ్యక్షులు కె. యుగేందర్ రెడ్డి, గోవిందరావుపేట యూనిట్ కార్యదర్శి పాయం కిశోర్, జాయింట్ సెక్రటరీలు పి. శ్రీవాణి, జి. రమాదేవిలు పాల్గొన్నారు.



# కాంగ్రేస్ పాపాల శతకం పుస్తకావిష్కరణ

టీఎస్ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి

**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
హైదరాబాద్‌లో కాంగ్రేస్ పాపాల శతకం పుస్తకావిష్కరణను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పుస్తకా విష్కరణకు ములుగు జిల్లా దేవగిరిపట్నంకు చెందిన బిఆర్ఎస్ మూడు మండలాల ఇంచార్జీ, తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రేస్ పాలనలో తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రాంతానికి చేసిన అన్యాయాలను 100 పాపాలను ఒక పుస్తక రూపంలో పొందు పరిచి దానిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కాంగ్రేస్ పార్టీకి ఎందుకు ఓటువేయాలని, 1956 లో తెలంగాణ ప్రాంతాన్ని బలవంతంగా ఆంధ్రాతో కలిపినందుకా ?, 1969 లో తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపి ఉద్యమాన్ని నీరుగార్చినందుకా ?, తెలంగాణ మలి దశ ఉద్యమంలో కాంగ్రేస్ మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయనందుకా ?, తెలంగాణకు పైసా ఇవ్వనని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి మాటలన ఖండించనందుకా ? తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకారంలోకి పోతుందని ఆనాటి సీఎం అహంకారంతో చెప్పినా మీరు నోరు మూసుకొని ఉన్నందుకా ? తెలంగాణ మలిదశ పోరాటంలోను ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నందుకా ?, తెలంగాణ ఉద్యమకారుల మీదకు తుపాకితో దూసుకెళ్లిన ఉద్యమ ద్రోహి రాష్ట్ర కాంగ్రేస్ అధ్యక్షుడిగా ఉన్నందుకా ? రైతులకు 9 గంటలు విద్యుత్ అని మ్యానిఫెస్టోలో చెప్పి 6 గంటలు మూడు విడుతలుగా ఇచ్చినందుకా ? 50 ఏళ్ల పాలనలో రైతులకు 24 గంటల కరంటు ఇవ్వాలన్న ఆలోచన రానందుకా ? రైతులకు 3 గంటల విద్యుత్ చాలని అన్నందుకా ? అన్ని సతీష్ రెడ్డి ప్రశ్నించారు..



# బిజెపి గాలిలో బిఆర్ఎస్, కాంగ్రేస్‌లు కొట్టుకుపోతాయి

ములుగు అభివృద్ధిపై మోడీ ప్రత్యేక శ్రద్ధ
గిరిజన యూనివర్శిటీకి రూ.900 కోట్లు
బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
బిజెపి గాలిలో బిఆర్ఎస్, కాంగ్రేస్‌లు కొట్టుకుపోతాయని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు డా. అజ్మీర ప్రహ్లాద్ బిజెపి పట్ల ఆకర్షితులై పార్టీలో చేరారని ఆయన అన్నారు. ములుగు నియోజకవర్గంలో బిజెపి పటిష్టంగా ఉందని, యువజ నులతో పాటు అన్ని వర్గాల ప్రజలు బిజెపికి మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. ములుగు బిజెపి అభ్యర్థి డా. అజ్మీర ప్రహ్లాద్ విద్యావంతుడని, ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడని, మాజీ మంత్రి స్వీర్గీయ అజ్మీర చందూలాల్ కుమారుడని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 303 బూతులు ఏర్పాటు చేశామని, సంస్థాగ తంగా 10 మంది కార్యకర్తలు ఉంటా రని తెలిపారు. 88 స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు, బూత్ సమ్మేళనాలు ఏర్పా టు చేసి పార్టీని బలోపేతం చేశామని వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ప్రహ్లాద్ గెలువడం ఖాయమని జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.



# దళిత వ్యతిరేకి బీఆర్ఎస్ పార్టీ

**మంగపేట నవంబర్07, ప్రభాతవార్త**
బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో బాగంగా ధళితులకు 3ఎకరాల భూమి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆహామీని మర్చిపోయి ధళితులను మొసం చేశారని మరో సారి ధళితులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని మండల ధళిత సంఘం నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ హెచ్చరించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములుగు ఎమ్మెల్యే సీతక్కను కొందరు బీఆర్ఎస్ నాయకులు విమర్శి స్తున్నారని, ప్రజలకు లబ్ధి చేయాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల కోడ్ వచ్చే ముందు ప్రభుత్వ పధకాలను ఏవిధంగా ప్రకటించారని ఆయన ప్రశ్నించారు. ఈకార్య క్రమంలో లంజపెల్లి రాజు, అడ్డూరి సమ్మయ్య, లంజపెల్లి నవీన్, బేత నర్సింహారావు, కోలుకుల సతీష్, గుండేటి జంపయ్య, లంజపెల్లి పున్నారావు తదితరులు పాల్గొన్నారు.



## వీరాపురంలో బీఆర్ఎస్‌కు రాం రాం

-అసమ్మతినేతలు మూకుమ్మడి రాజీనామాకు సిద్ధం -బీఆర్ఎస్ నాయకులు విస్మరించారని ఆరోపణ

**మేడారం, ప్రభాతవార్త :**
ఎంతో కాలంగా బీఆర్ఎస్‌లో పనిచేసినప్పటికి మా గ్రామాన్ని కాతరు చేయడం లేదని వీరాపురం గ్రామస్తులు మండిపడ్డారు. ములుగు జిల్లాలోనే వీరాపురం అంటే బీఆర్ఎస్ అని బందగుర్తుగా ఉండేది. ఈ గ్రామంలో 760 ఓట్లు ఉంటాయి. గ్రామస్తులందరూ ఏకమై సోమవారం రాత్రి సమావేశమయ్యారు. మండల ఉపాధ్యక్షుడు పెనక విశ్వనాధం, గ్రామపెద్ద ఉసం రామారావు ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులు, పెద్దలు, ఈ సమావేశంలో ఉన్నారు. చాలాకాలంగా తాము ఎంతో సేవలందించాను. ఈ మధ్యకాలంలో బీఆర్ఎస్ మండల నాయకులు కానీ, జిల్లా నాయకులు కానీ, కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. మా సమస్యలను విస్మరించారు. మీటింగ్‌లకు, సమావేశాలకు పిలవడం లేదు. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల విషయంలో కూడా మా గ్రామానికి ఎలాంటివి చెందలేదు. బీరెల్లి గ్రామపంచాయతీలో ఏకైక గ్రామంలో వీరాపురం టీఆర్ఎస్‌గా నిలబడింది. మండల కమిటీ నాయకులు తోలెం కాంతారావు, పూనం లింగయ్య, జవ్వాజి మల్లయ్య, వీరితోపాటు మరొక 50 మంది బీఆర్ఎస్‌కు రాజీనామాలు సమర్పించనున్నట్లు తెలిపారు. రెండు మూడు రోజుల్లో పార్టీ మారుతున్నట్లు మా గ్రామాన్ని గుర్తించి సమస్యలను పరిష్కరించిన పార్టీకే తమ మద్దతు ఇస్తామని తెలిపారు. మేము ఇంతకాలం ఏ పార్టీనైతే నమ్ముకుని ఉన్నామో ఆ పార్టీ నాయకులు మమ్మల్నివిస్మరించడం మాకు ఎంతో బాధ కలిగించిందని అన్నారు. రంగాపురం మొత్తానికి కాంగ్రెస్ అయినప్పటికి వీరాపురం గ్రామమంతా ఛాలెంజ్‌గా తీసుకుని బీఆర్ఎస్ పార్టీలో పనిచేశామన్నారు. మమ్మల్ని విస్మరిస్తే మేము ఎలా పనిచేస్తామన్నారు.



## కరాటే కోచ్ చందా హనుమంతరావుకు సన్మానం



**మేడారం, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బయ్యక్కపేట గ్రామస్తుడు చందా హనుమంతరావు కరాటే కోచ్‌గా రాష్ట్రంలోనే రాణిస్తున్నాడు. ఇతని సేవలను గుర్తించి రాష్ట్ర అకాడమీ చందా హనుమంతరావును మంగళవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భ ంగా కోచ్‌ల సంఘం నాయకులు మాట్లాడుతూ .. హనుమంతరావు షోటోకాన్ కరాటేలో ఎంతో కాలం పనిచేస్తూ ఆశ్రమ పాఠశాలల్లోని, ప్రైవేటు హై స్కూల్‌లోని విద్యార్థులకు శిక్షణ ఇస్తూ ఆరోగ్యంగా ఎదిగేందుకు దోహదపడేదన్నారు. ఇటీవల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 26 పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 15 రోజుల పాటు శిక్షణ ఇచ్చారని, షోటోకాన్ కరాటే పోటీలు డివిజన్ స్థాయిలో గెలుపొందిన వారికి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనగా బంగారు పథకాలు సాధించారని అన్నారు. చందా హనుమంతరావు కృషి వల్లనే ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మెరుగైన కరాటే కోచ్‌లో శిక్షణ పొందుతున్నారని అన్నారు.

# ఎన్నికలు రాగానే ప్రతిపక్ష పార్టీల నేతలు వస్తారు: ఎమ్మెల్యే చల్లా

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

సంక్రాంతి పండక్కి వచ్చే బసవన్నల్లాగా ఎన్నికలు రాగానే ప్రతిపక్ష పార్టీల నేతలు వస్తారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ 15, 16వ డివిజన్ పరిధిలోని పోతరాజు పల్లె, గొర్రెకుంట, కీర్తి నగర్, గరీబ్ నగర్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పరకాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెల్లని రూపాయికి, తనకంటూ ఒక తటస్థ నియోజకవర్గం లేదని, నర్సంపేట నియోజకవర్గంలో తనను నమ్ముకున్న కార్యకర్తలను వదిలి వరంగల్ పశ్చిమకి వచ్చారు. అక్కడ ఎన్నికలు పూర్తికాగానే మళ్లీ పరకాల నుండి పారిపోతారని అన్నారు. రాజకీయం జీవితంలోకి వచ్చాక పరకాల ప్రజలకు దూరంగా నేను ఎక్కడికి పారిపోలేదు. కాలం ప్రకారం వచ్చే పక్షులు



ఉంటాయని, మళ్ళీ కాలం తరువాత ఇంకో ప్రదేశానికి వెళ్తాయని అలాంటి వలస పక్షి రేవూరి అని ఆయన మండిపడ్డారు. నేను మీ కష్టనష్టాల్లో మీకు తోడు ఉన్నానని తెలిపారు. గతంలో గరీబ్ నగర్ వాసుల చిరకాల కోరిక పట్టాలు అందించమని, మీ చిరకాల కోరికను నేను నెరవేర్చడమే కాకుండా మీ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసామని, మీరు ఎంత అభివృద్ధి జరిగిందో ఆలోచించాలని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో అధిక నిధులు తీసుకు వచ్చి అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో మన డివిజన్‌లు ఉన్నాయని అన్నారు. నియోజక వర్గంకు టెక్స్ పార్క్ తీసుకు వచ్చామని దాని ద్వారా ఓంతో నిరుద్యోగులకు ఉపాధి అవ కాశాలు కల్పించబోతున్నామని అన్నారు. దేశంలోనే ముందజ స్థాయిలో టెక్స్‌టైల్స్ పార్క్ ఉందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయ కులు తదితరులు



పాల్గొన్నారు.

# అభివృద్ధే చల్లా తారకమంత్రం

- -నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ధర్మారెడ్డి
- -ఎవరూ చేయని అభివృద్ధి ఆయనకే సొంతం
- -నీరాజనాలు పడుతున్న నియోజకవర్గ ప్రజలు
- -ప్రచారంలో బ్రహ్మరథం పడుతోన్న మహిళలు
- -వెల్లువలా చేరికలు...నిండుకుండలా బిఆర్ఎస్

(పరకాల- ప్రభాతవార్త)

అభివృద్ధి అంటే పరకాల నియోజకవర్గం అనే లెక్కలో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో చెప్పుకుంటూరంటే చల్లా ధర్మారెడ్డి ఏ విధంగా



నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తపన పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. గత పాలకులు తమ అభివృద్ధిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనులు చేస్తే వారి లెక్క వేరు తన రూటు వేరంటూ పరకాల తన సొంత ఇల్లని తన ఇంటిని బాగు చేసుకునే బాధ్యత తనదేనంటూ అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా ఆయన మారారు. బతికే కొద్దికాలం హంసలా బ్రతకాలని అలా కాని బతుకు నిరర్ధకమనే విషయన్ని ప్రతి ఒక్క నాయకుడు గుర్తుంచుకోవాలని, ఆయన అంటుంటారు. నియోజక వర్గానికి నిధులు ఏ విధంగా తీసుకు రావాలి అనే విషయంలో ఆయనది అందెవేసిన చేయి అని చెప్పుకోవాలి. జిల్లాలో ఎంతోమంది సీనియర్ నాయకులు ఉన్నా చల్లా ధర్మారెడ్డి తీసుకువచ్చినన్ని నిధులు మరే నాయకుడు ఉన్నా చల్లా ధర్మారెడ్డి తీసుకువచ్చినన్ని నిధులు మరే నాయకుడు ఇంతవరకు తీసుకు రాలేదంటే అది ఆయన సామ ర్థ్యానికి నిదర్శంగా చెప్పు కోవచ్చు. ధర్మారెడ్డికి సీటు కేటాయించిన కేసీఆర్ తమకు పెద్ద దేవుడని నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు. తమ నాయకుడు చల్లాను నియోజక వర్గంలో కుల, మతాలకు అతీతంగా ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించు చుకుం టామని వారు పేర్కొంటున్నారు. అందరికి అభివృద్ధి ఫలాలు అందాలని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ వచ్చగా ఉండాలనే ఏకైక లక్ష్యంతో పని చేస్తున్న ఆయనను ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని నియోజకవర్గ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు కోరుతున్నారు. తమకు ఇటువంటి నాయకుడిని అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి తాము జీవితాంతం రుణపడి ఉంటామని వారు అంటున్నారు. ఏది ఏమైనా రాబోయే ఎన్నికలలో చల్లా ధర్మారెడ్డి విజయం తథ్యమని వారు చెబుతున్నారు.

**పరకాల లలో చల్లాకి జేజేలు...**

నిత్యం ప్రజలతోనే నడుస్తూ ప్రతి కార్యకర్తలకు అండగా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలో కొడుకుగా.. అన్నగా పేదలకు ఆపన్న హస్తంగా ఉన్న పరకాల ఎమ్మెల్యే చల్లాకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సుమారు రూ.5500 కోట్లతో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బిఆర్ఎస్ పార్టీని విజయ తీరాలకు చేర స్తుందని నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ధర్మారెడ్డి గెలుపు నల్లేరుపై నడకే నంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. దానికి తార్కాణమే చల్లా ప్రచారానికి తరలివచ్చిన ప్రజలే సాక్షి



అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో గ్రామాలలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యర్థి పార్టీలకు కనుకు లేకుండా చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు చల్లా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ధర్మారెడ్డి మరింత చేరువయ్యారు. సంక్షేమ పథకాల ద్వారా నియోజక వర్గంలో ప్రతి కుటుంబంలో పెద్దన్నగా పేరు పొందిన ధర్మారెడ్డి ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించడం ఖాయమని బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**వెల్లువలా చేరికలు...**

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులవుతోన్న అనేక మంది ప్రత్యర్థి పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. నిండుకుండలా కనిపిస్తోన్న పార్టీ నియోజక వర్గంలో తిరుగులేని శక్తిగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# నెక్కొండ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేశా: పెద్ది

నెక్కొండ, నవంబర్ 7, ప్రభాతవార్త

నెక్కొండ మండల అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేశానని ఈ సారి అవకాశం ఇస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుంచుతానని నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని రామన్న కుంటతండా, టీకేతండా, అమీన్‌పేట, పనిక, దీక్షకుంట్ల, దేవునితండా, సీతారాంపురం, ముదిగొండ, బంజరుపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అహర్నిషలు శ్రమిస్తున్న ఉద్యమ బిడ్డను నేనన్నారు. నాకు పోటీగా నిలబడ్డ వారి పనితనమేమిటో మరు గతంలో చూశారన్నారు. దొంగ సింపతీలతో మరోసారి ముందుకొస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గంలో



ఏ ఊర్లో, ఏ వ్యక్తికి ఏం కావాలో నాకు మాత్రమే తెలుసన్నారు. ఏ ఆపద ఉన్న అర్ధరాత్రి నా తలుపు తట్టే సాన్నిహిత్యం వారికి నాతో మాత్రమే ఉందన్నారు. ఇరిగేషన్ సర్క్యూట్ మీద కనీస అవగాహన లేని వీళ్ళు, నీళ్ల గురించి వ్యవసాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంద న్నారు. కరోనా ఆపద కాలంలో పత్తాలేనోళ్లకు ఈ మధ్యనే ప్రజల మీద ప్రేమ పుట్టుకొచ్చిందన్నారు. నేను మాత్రం నిత్యం అందుబాటులో ఉండి తక్షణమే స్పందించానన్నారు. పేదింటి బిడ్డను నేను, నీతి నిజాయితీతో కూడిన నిస్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్న కుళ్ళు కుతం తాలు నా జీవితంలో లేవు రావన్నారు. ప్రతి పేదింటి మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక చేయూతనకు ఎంతగానో ఉపయోగపడే సంక్షేమ పథకాలు ప్రభుత్వానివన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, జలగం సంపత్‌రావు, కొమ్ము రమేష్‌యాదవ్, గంటుక సోమయ్య, కొణిజేటి బిక్షపతి, సూరం రాజిరెడ్డి, ఇసుగాల రాజేందర్‌రెడ్డి మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తు హాజరయ్యారు.

# అపదొస్తే అందుబాటులో ఉంటా

## -ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, నవంబర్7, ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా నా సొంత ఊరు ఉగ్గంపల్లిలో నా ఇంటి వద్ద ఉండి సేవ చేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అతిథిగృహంలో మండలంలోని ఆటోయూనియన్ అసోసియేషన్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో యూనియన్ అసోసియేషన్‌కు నూతన భవనాన్ని కేటాయిస్తామన్నారు. డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్నివిదాల అభివృద్ధి చేస్తామన్నారు. వలస పక్షుల్లాగా కాంగ్రెస్ నాయకులు ఓట్ల టైంలో వచ్చి ప్రజలను మభ్యపెట్టేవారిని నమ్మవద్దని సూచించారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేను లోకల్ మీరు ఎప్పుడైనా రావొచ్చు కాని నాన్‌లోకల్ వారి వద్దకు ఎలా పోతారని ప్రశ్నించారు. డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన నాకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపిపి గుగులోతు వెంకన్న, ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, బాలాజీ, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్దపీట

## -బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్

మహబూబాబాద్, నవంబర్7, ప్రభాతవార్త



రాబోయే రోజుల్లో సిఎం కేసిఆర్ నాయకత్వంలో వచ్చే నూతన సర్కారులో సబ్బండ వర్గాలకు పెద్దపీట వేయనున్నారని మహబూబా బాద్ నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని 22,23,24వ వార్డులలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని మళ్లీ కాంగ్రెస్ వస్తే గత సమస్యలు పునరావృతం అవుతాయని ప్రజలు సమస్యలను కొనితెచ్చుకోవద్దని కోరారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను రూపొందించిందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారిణికి ఆర్థిక సహాయం చేసిన మంత్రి

రాయపర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త

రాయపర్తి మండలం సూర్యతండా గ్రామానికి చెందిన జూడో క్రీడా జిల్లా క్రీడాకారిణి మునవత్ స్వాతి ఢిల్లీకి ఎంపిక అవ్వగా ఆమెకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆర్థిక సహాయం పంపించిన సందర్భంగా, ఆమెకు మండల పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉండటి సతీష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోతు జాజు నాయక్, ఎంపీటీసీ మునవత్ వెంకన్న, సర్పంచ్ జగన్, పార్టీ ముఖ్య నాయకులు భాషబోయిన సుధాకర్, గారె కిరణ్, గోస నాయక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# తూర్పులో ముస్లిం మైనార్టీలంతా కాంగ్రెస్ వైపే

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
### మాజీమంత్రి కొండా సురేఖ
### ఎండి.అమిరుద్దీన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కాంగ్రెస్‌లో చేరికలు

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 07, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. వరంగల్ నగరం 22వ డివిజన్‌లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో మంగళ వారం ఎండి.అమిరుద్దీన్ (చోటు) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు కొండా దంపతులు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాద రంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా దంపతులు మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిదేళ్ల దొరల పాలన సాగిందని, ధరణితో భూములు ఆక్రమించారని, కేసిఆర్ ప్రభుత్వం పేదలకు చేసింది శూన్యమని కేసిఆర్ కుటుంబ పాలన అవినీతి అక్రమాలతో పరిపాలన సాగించారని విమర్శించారు. ఎమ్మెల్యే నరేందర్ అభివృద్ధి అనే మాటలే తప్ప నియోజకవర్గంలోని పేదలను ఏనాడూ పట్టించుకోలేదని కబ్జాలు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండి పడ్డారు. సోనియా గాంధీ నేతృత్వంలో ఆరు గ్యారంటీ పథకాల ద్వారా ప్రజలు రాబోయే రోజుల్లో సుఖ సంతోషాలతో ఉంటారని కాంగ్రెస్ చేయి గుర్తుపై ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉరుసు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, సయ్యద్ వసీం, మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణు, బత్తుల వినోద్ కుమార్, కరుణాకర్, చాంద్ పాషా మామా అఫ్రోచ్, మహమ్మద్ అక్రమ్, మహమ్మద్ షఫీ, సయ్యద్ బిలాల్ మహమ్మద్ తాసీన్, ఇర్ఫాన్, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు బిఆర్ఎస్ అభివృద్ధి పథకాల ప్రచారం

### ఎమ్మెల్యే నరేందర్ గెలుపు కోసం డివిజన్‌లో విస్తృత ప్రచారం
### కార్పొరేటర్ గందె కల్పన నవీన్

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 07, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పేదల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలతోనే మరోమారు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రఆవడం హ్యాట్రిక్ ముఖ్య మంత్రిగా కేసిఆర్ రికార్డులు సృష్టించడం ఖాయమని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్‌లోని బృందావన కాలనీ, సంతోషిమాత



కాలనీ, సాయినగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం భాగంగా గడప గడపకు బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన అమలు చేయబోయే సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్నపునేని నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గందె కల్పన నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

#### ప్రతిజ్ఞ పూనిన ఎన్టీఆర్ కాలనీ వాసులు



భారీ వర్షాలతో అతలాకుతలమైన ముంపు ప్రాంతాల్లో పర్యటించి కష్టకాలంలో మమ్మల్ని ఆదుకున్న వారికే తమ ఓటు వేస్తామని 28వ డివిజన్‌లోని ఎన్టీఆర్ కాలనీ వాసులు ప్రతిజ్ఞ పూనారు. తమ కష్ట సుఖాల్లో పాలు పంచుకుని అన్ని విధా లుగా సహాయ సహ కారాలు అందించి తమ బాధలు పట్టించుకున్న బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌కే తమ ఓటు వేస్తామని ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు ముక్తకంఠంతో నినదించారు.

# వర్ధన్నపేటలో కారు స్పీడుకు హస్తం బ్రేక్

### ప్రచారంలో దూసుకు పోతున్న కాంగ్రెస్
### ఊరూరా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
### కాంగ్రెస్ అభ్యర్థి కెఆర్ నాగరాజు

*హసన్‌పర్తి నవంబర్ 07 ప్రభాతవార్త:*

వర్ధన్నపేట నియోజకవర్గంలో అధికార పార్టీపై ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతుందని బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి వస్తున్న నాయకులను కార్యకర్తలను చూస్తుంటే అర్థం అవుతుందని వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కెఆర్ నాగరాజు అన్నారు. ఊరిలో ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇవ్వని కెసిఆర్ గల్లీకో బెల్ట్ షాపు మాత్రం తెరిచారని ఇచ్చిన హీమీలను మరిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లకోసం వస్తారని అన్నారు. వర్ధన్నపేటలో శాసన సభ్యునిగా గెలిపిస్తే నియోజ వర్గంలో కబ్జాలు లేని నియోజ వర్గంగా అభివృద్ధి ఏంటో చూపి స్తానని అన్నారు. రైతు భరోసా, గృహజ్యోతి, యువ వికాసం, ఇలా ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు వివరించి ప్రచారం నిర్వహించారు. అదికార పార్టీ ఎమ్మెల్యే వ్యవహార శైలితో పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకత్వం అసంతృప్తితో ఉందని ఇంకనూ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి రావడానిక క్యూ కడుతున్నారని అన్నారు. వర్ధన్నపేటలో అసంతృప్తి వర్గపోరు లేదని అందరిని కలుపుకుని ముందుకు వెల్తున్నానని వర్ధన్నపేటలో కాంగ్రెస్ విజయం కాయం అన్నారు. దశాబ్దాల కాలంగా ఉధ్యమాలు చేసి పార్టీకి ఎంత సేవ చేసినా సరైన గుర్తింపు లేదని నిన్నగాక మొన్న వచ్చిన నాయకులను అందలం ఎక్కిస్తున్నారని మొదటి నుండి కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థాణం కరువైందని అన్నారు. తెలంగాణ తెచ్చిన



బిఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోనే బంగారు తెలంగాణ సాధ్యమని ఉద్యమ కారులకు సముచిత గౌరవం దక్కు తుందని అందుకే బిఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# కారు దిగి హస్తం గూటికి...

*వేలేరు నవంబర్ 07 ప్రభాతవార్త:*

తెలంగాణ ఉధ్యమం నుండి ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీకి ఎంతో కృషి చేశామని బిఆర్ఎస్ పదవికి ప్రాదమిక సభ్యత్వానికి వేలేరు మండల నాయకులు రాజీనామ చేసి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. మంగళవారం వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో తెలంగాణ ఉద్యమ కారులు నియోజకర్గ కన్వీనర్ మండల సమ న్వయ కర్త మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పోలు తిరుపతి, కొలిపాక వెంకటేశ్, హారీఫ్, తెల శ్రీకాంత్‌లు ఉన్నారు. దశాబ్దాల కాలంగా ఉధ్యమాలు చేసి పార్టీకి ఎంత సేవ చేసినా సరైన గుర్తింపు లేదని నిన్నగాక మొన్న వచ్చిన నాయకులను అందలం ఎక్కిస్తున్నారని మొదటి నుండి కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థాణం కరువైందని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ తెచ్చిన బిఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తోనే బంగారు తెలంగాణ ఉధ్యమ కారులకు సముచిత గౌరవం దక్కుతుందని అందుకే బిఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.



---

## వరంగల్ వార్త



## బీజేపి,కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

*నడికూడ,ప్రభాతవార్త:*



పరకాల నియోజక వర్గం నడికూడ మండలంలోని పులిగిల్ల గ్రామంలో బీజేపి,కాంగ్రెస్ పార్టీల నుండి యువ నాయకులు ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు.నియోజక వర్గంలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసుకుంటున్నామని దాని ద్వారా నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు దక్కించుకుంటామని తెలిపారు.పార్టీలో చేరిన వారిలో కుక్కల సంతోష్,రంజిత్,రాకేష్,నితీష్,కుక్కల సందీప్, సమ్మయ్య, వినయ్,కుక్కల శ్రీకాంత్, షేముషారుద్దీన్, రమేష్, వెంకటేష్, రాజు,వంశీ,అన్వేష్,కిషోర్,శ్రీకాంత్,రాజేష్,మునిరాజ్,రాహుల్,శ్రావణ్,అభి, భేతు శ్రీకాంత్,జక్కుల వినయ్,ప్రణయ్,కుక్కల రమేష్,నగేష్, సంతోష్, సురేష్,సారంగపాణి,సంతోష్,దొంగల వినయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిదులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పంతిని సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

*ఐనవోలు,ప్రభాతవార్త*

పంతిని గ్రామంలోని 33/11 కెవి సబ్‌స్టేషన్ కార్యాలయ ఆవరణంలో నేడు విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహిస్తున్నట్లు టిఎస్ ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి వేణు గోపాల చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్దరణ,కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం,వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల,లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు,అదనపు లోడ్ క్రమబద్దీకరణ, సర్వీసు పేరు మార్పు,వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు,కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబందించి విద్యుత్ వినియోగ దారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1.00గంట వరకు ఫిరా ్యదులు స్వీకరించబడుతాయని పేర్కొన్నారు.కావున విద్యుత్ వినియో గదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## బిజెపిని వీడిన మండల కార్యకర్తలు

*భీమదేవరపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త:*

బిజెపి పార్టీ నుండి మండల కార్యకర్తలు విడిపోయారు గురువారం రోజున ఊస కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో పార్టీని వీడినట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని జి.ఎస్.ఆర్ అభిమానంతో ఇన్ని రోజులు పార్టీలో ఉన్నామని బిజెపి పార్టీ విధానాల నచ్చక పార్టీ నండి 50 మంది కార్యకర్తలు తో బయటకు వెళ్ళిపోతున్నామని త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒద్దుల సంపత్ మీస మహేష్ గొల్లపల్లి రవీందర్ కోటి తదితర 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.






# జనగామ సమగ్రాభివృద్ధే ధ్యేయం

**- ఆశీర్వదిస్తే ఐదేళ్లు సేవకుడిగా పనిచేస్తా**

**-బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :

జనగామ సమగ్రాభివృద్ధికి పనిచేస్తానని, నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ఐదేళ్ల సేవకుడిగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్సీ, జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ బీఆర్ఎస్ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు వేలాదిమంది తరలివచ్చారు. మహిళలు మంగళహారతులు, బోనాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని ఆయన నివాసం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అభిమానులు నృత్యాలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానన్నారు. నియోజకవర్గ పెద్దలు పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, మండల శ్రీరాములు, సిద్దిరాములు, పోకల జమున పట్టణ అధ్యక్షుడు తాళ్లసురేష్‌రెడ్డి నాయకత్వంలో రెండుసెట్ల నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. జనగామ సమగ్రాభివృద్ధికోసం ప్రజలంతా బీఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు. నియోజకవర్గం ఇప్పటికే చాలా అభివృద్ధి చెందిందని, ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందని, కేసీఆర్ సహకారం, నియోజకవర్గ పెద్దల సలహాలు, సూచనలతో అభివృద్ధిని వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. అయితే ప్రజల సంపూర్ణ సహకారంతో ఎమ్మెల్యేగా తప్పకుండా గెలుపొందు తానన్న విశ్వాసం నాకు ఉందన్నారు. నియోజకవర్గ అందరి పెద్దల సహకారంతో ఎన్నికల రణరంగంలోకి దిగుతానని, ఇప్పటివరకు ప్రజాప్రతినిధులుగా ఉన్నవారి సలహాలు, సూచనలు పాటిస్తూ జెండాను ఎగురవేస్తానని స్పష్టంచేశారు. ప్రత్యేక ప్రణాళికతో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, జనగామకు చెందిన ప్రజా ప్రతినిధుల సహకారంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికోసం పనిచేస్తానని తెలిపారు.



## విద్యావేత్త చుక్కారామయ్యను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్యను మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హైదరాబాద్‌లోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా చుక్కారామయ్యతో కొద్దిసేపు మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. తాను పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు తెలిపారు. త్వరలోనే వచ్చి కలుస్తామని మాట ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా, గతంలోనూ మంత్రి దయాకర్‌రావు చుక్కారామయ్యను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వయోభారంతో వచ్చిన సమస్యలతో సతమతం అవుతున్న రామయ్య త్వరగా కోలుకోవాలని మంత్రి దయాకర్‌రావు ఆకాంక్షించారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామివారికి అష్టోత్తర పాదపద్మారాధన సేవ

చిల్పూర్, నవంబరు 7 ప్రభాతవార్త :



శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చిల్పూర్ గుట్ట ఆలయంలో మంగళవారం పురస్కరించుకుని స్వామివారికి అష్టోత్తర పాదపద్మారాధన సేవ, బంగారు పద్మాలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీస్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, బి.రవీందర్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

దేవరుప్పుల, నవంబరు 7 ప్రభాతవార్త :

దేవరుప్పుల బీఆర్ఎస్ మండల జాగృతి కన్వీనర్ పులిగిల్ల వెంకన్న, కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఓడపల్లి రవి, బుర్ర మహేందర్, సత్తయ్య, రాజ్‌మహ్మద్, పూర్ణ తదితరులు నల్లశ్రీరాములు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పుల్లయ్య, సురేష్, మురళి, రాము, ఉమేష్, నిఖిల్, నర్సి రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ ఆత్మగౌరవ సభకు బయలుదేరిన బీజేపీ శ్రేణులు

తరిగొప్పుల, నవంబరు 7 ప్రభాతవార్త :



ఎల్‌బీనగర్ పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే బీసీ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయడం కోసం మండలకేంద్రం నుంచి బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌కు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్‌బీ స్టేడియంలో కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమని భరోసా కల్పించేందుకు బీజేపీ తెలంగాణ శాఖ నిర్వహిస్తున్న బీసీల ఆత్మగౌరవ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొని బీజేపీ శ్రేణులకు, రాష్ట్ర ప్రజలకు సందేశమివ్వనున్నారని, అందుకుగాను సభ విజయవంతం చేయడం కోసం బయలుదేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కులసంఘం నాయకులు భూసా రాజుయాదవ్, పులిగిల్ల సిద్దయ్య, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, కొన్నెరాజు, జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు రాంనరసింహారెడ్డి, రాష్ట్ర నాయుకడు బండప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి రామ్ బ్రహ్మాచారి, జంగ వీరకుమార్, పెద్దబోయిన రాజు, కావటిరాజు, వివిధ గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలో నగదు స్వాధీనం

తరిగొప్పుల, నవంబరు 7 ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా హౌసింగ్ బోర్డు ప్రాంతానికి చెందిన వల్లెపు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఒంగోలుకు రూ.54వేల నగదును సరైన ధ్రువపత్రాలు లేకుండా తరలిస్తుండగా మండలకేంద్రంలోని ఏన్యానాయక్ తండా చెక్‌పోస్టు వద్ద స్టాటిక్‌సర్వేలెన్స్ టీం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి 11గంటలకు నగదును పట్టుకుని సీజ్‌చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్‌జవాన్లు, ఎస్ఎస్‌టి ఆఫీసర్ గుజ్జు రవీందర్, కానిస్టేబుల్ గాలిబ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మూరి గెలుపుకోరుతూ కాంగ్రెస్ గడపగడపకు ప్రచారం

బచ్చన్నపేట, నవంబరు 7 ప్రభాతవార్త :



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపుకోరుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలపై మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు ప్రచారం నిర్వహించి ప్రజలకు పథకాలపై వివరిస్తూ అవగాహన కల్పించారు. అన్నివర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని సూచించారు. ఆరు గ్యారంటీలపై ఉన్న పథకాలను ఇంటింటా వివరించారు. నల్లగోని బాలకిషన్, కోడూరి మహాత్మాచారి, అల్వాల ఎల్లయ్య, బొమ్మెర్ల వేణువందన, మాజీ ఎంపీటీసీ బుర్ర బాలమణి, గోలి బుచ్చిరాజు, మోహిన్‌రెడ్డి, పెనుబల్లి వెంకటేశ్, లక్కర్సు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుకోరుతూ ప్రచారం

బచ్చన్నపేట, నవంబరు 7 ప్రభాతవార్త :



బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోరుతూ బచ్చన్నపేట మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి గడపగడపకు వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటువేయాలని ప్రజలను అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సీనియర్ నాయకులు పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, కొండి వెంకటరెడ్డి, గుర్రపు బాలరాజు, ఎండి.అజిమ్, ఉప్పలోజు నరసింహచారి, కొండ హరికృష్ణ, జిల్లా సందీప్, బొమ్మన అంజనేయులు, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, గంధమల్ల నరేందర్, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, కైసర్ పాల్గొన్నారు.

# భారీగా కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేసిన సింగపురం ఇందిర

**చిల్పూర్, నవంబరు 7 (ప్రభాతవార్త) :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఉత్తమ్‌రావు దాల్వి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి కైలాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సింగపురం ఇందిర మాట్లాడుతూ ఈరోజు నిజంగా చాలా ఆనందంగా ఉందని, నా కుటుంబ సభ్యుల్లా తనను భావించి తన నామినేషన్ దాఖలు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులలో కూడా ఇలాగే తనను ఆదరించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాలలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, మళ్లీ ఇప్పుడు ఈ నియోజకవర్గం



బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి మళ్లీ దీవించండి అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెబుతున్నాడన్నారు. గడిచిన 30ఏళ్లలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా తాను కూడా ఆ పార్టీలో ఉన్నాడని అప్పుడు గుర్తు రానటువంటి అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తాడో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన అభివృద్ధి చేసిన అంశాలు ఏమీ లేవని, మూడునెలల క్రితం స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని పత్రికా ముఖంగా చెప్పిన విషయం నిజం కాదా అని దీనిపై మీరు ఎక్కడైనా చర్చా వేదికపై మాట్లాడేందుకు మేము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.ఆనాడు విద్యాశాఖ మంత్రిగా ఉండి నియోజకవర్గానికి ఒక డిగ్రీకాలేజీ తీసుకరాలేదని, ఈనాడు అభివృద్ధి చేస్తాననడం విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశారు. రానున్న రాజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీ పథకాలను తప్పక అమలు చేస్తామని నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కావాలో అలాంటి అభివృద్ధి చేసి చూపెడుతామని సభా ముఖంగా మాట ఇస్తున్నానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**చిల్పూర్, నవంబరు 7 (ప్రభాతవార్త) :**



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి కోరారు. చిల్పూర్ మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి చిల్పూర్‌గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి గ్రామాలలో ప్రచారం చేపట్టాలని కోరారు. గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ చేసిన ప్రాజెక్టుల గురించి సంక్షేమ పథకాల గురించి గడప గడపకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్‌నాయక్, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, జనగాం యాదగిరి, ఇల్లందుల హరిబాబు, కొయ్యడ రామదాస్, గుర్రపు వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ రాజన్‌బాబు, లోడం రజిత, రవీందర్, సర్పంచ్ ఏదునూరి రవీందర్, మరిపెల్లి శ్యాంకుమార్‌రెడ్డి, గాలి ప్రవీణ్, బొల్లు బిక్షపతి, ఉడుత వెంకట్‌నారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లో ప్రచారం చేయాలి

**దేవరుప్పుల, నవంబరు 7 (ప్రభాతవార్త) :** దేవరుప్పుల మండలంలో మంగళవారం కామారెడ్డిగూడెం, కడవెండి గ్రామాల్లో గ్రామ బూత్‌స్థాయి కమిటీలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ హాజరై మాట్లాడారు. నేటినుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం ఇంటింటి ప్రచారం మొదలుపెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి తెలియచేస్తూ పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన అభివృద్ధి పనులను, ప్రత్యక్షంగా, పరోక్షంగా చేసిన పనులు విధిగా గుర్తుచేయాలన్నారు. కార్యకర్తలు సమన్వయంతో కలిసి ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పట్టించాలన్నారు. కేసీఆర్ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను తుచ తప్పకుండా అమలు పరుస్తూ మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ వైపు అడుగులు వేస్తున్న అంశాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. కేసీఆర్ భరోసా పేరుతో అవగాహన కల్పించాలని కారు గుర్తుకు ఓటువేసి ఎర్రబెల్లికి భారీ మెజార్టీ లక్ష్యం ప్రతీ ఒక్క కార్యకర్త తన బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి బయిని పల్లి మనోహర్‌రావు, మాజీ మండలపార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం, రైతుబంధు మండల అధ్యక్షుడు ఐదునూరి నర్సింహారెడ్డి, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, నాయకులు మెలుగూరి రమేష్, జేరిపోతుల సాయిలు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లుతున్న ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు

**పాలకుర్తి, నవంబరు 7 (ప్రభాతవార్త) :** పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలోని జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన ఎ.వెంకటేశ్వర్లు గోవర్ధనగిరికి బదిలీపై వెళ్లుతున్న సందర్భంగా ఉపాధ్యాయుడిని గజమాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు విస్నూర్ పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సర్పంచ్ నకీర్త యాకయ్య, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, స్కూల్ కమిటీ మెంబర్ సురేష్‌రావు, పాఠశాల చైర్మన్ బేజాడి సంపత్, పూర్వ విద్యార్థులు అడ్డూరి భూపాల్‌రావు, నవీలిపురి వెంకటేశ్వర్లు, పోలాస సోమన్న, భద్రయ్య చారి, సోమేశ్వరరావు, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవ సభకు తరలిన బీజేపీ నేతలు

**బచ్చన్నపేట, నవంబరు 7 (ప్రభాతవార్త) :**



బీజేపీలో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రం నుంచి బీసీలకు రాజ్యాధికారం, బీసీ సీఎం నినాదంతో హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే ఆత్మగౌరవ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ వస్తున్నారని, ఈ సభకు బచ్చన్నపేట మండలం నుంచి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్; ఉపాధ్యక్షుడు పెండెం నాగేష్, జలంధర్, సందెల రాములు, పోతుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**జనగామ, నవంబరు 7 (ప్రభాతవార్త) :**



జనగామ పట్టణంలోని గాయత్రి గార్డెన్స్‌లో జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపుకోసం గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ భారీ మెజార్టీతోగెలిపించాలని ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, జనగామ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి దయాకర్‌రావు గెలుపుకోసం విస్తృత ప్రచారం

**పాలకుర్తి, నవంబరు 7 (ప్రభాతవార్త) :** పాలకుర్తి పట్టణంలో పంచాయతీరాజ్ శాఖమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం పట్టణంలోని 53వ బూత్ ఇన్‌చార్జి జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పాలకుర్తిపై ప్రత్యేకశ్రద్ధ పెట్టి సీసీరోడ్లు, దేవాలయాల అభివృద్ధి పరిచానని, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా నీరు అందిస్తున్నామని, కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిన తనను భారీ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, నాయకులు కమ్మగాని రమేష్,



కాటబత్తిని రమేష్, సలేంద్ర సోమన్న, పన్నీరు సారంగపాణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, కమ్మగాని సుధాకర్, ఏనుగుతల అశోక్, ఎండి.యాకూబ్, సలేంద్ర శేఖర్, బొమ్మశెట్టి కుమార్, శేరు వెంకన్న, ఎండి.రాజ్‌మహ్మద్, వంగ అశోక్, చిలువేరు సోమయ్య, ఎండి.తాహీర్, ఎండి.రహీమ్, గాదె నర్సి రెడ్డి, బొమ్మశెట్టి సుధాకర్, బొమ్మశెట్టి సోమనర్సయ్య, శోభన్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతన్నల ఆవేదన

**దేవరుప్పుల, నవంబరు 7 (ప్రభాతవార్త) :** దేవరుప్పుల మండలంలోని సోమవారం రాత్రి, మంగళవారం ఉదయంకురిసిన అకాల వర్షాలతో రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. నాలుగు నెలలు రాత్రింబవళ్లు తిండి, నిద్ర లేకుండా కష్టపడి చేతికి వచ్చిన పంట అకాల వర్షాల కారణంగా ఒకేసారి నేలమట్టం అయ్యేసరికి రైతన్న కన్నీటి పర్యంతమయ్యారు. ఇటు కల్లంలో పోసిన వరిధాన్యం వర్షానికి కొట్టుకపోగా రైతులు వెంటనే ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసుకోవాలని, నష్టపోయిన రైతులకు అధికార యంత్రాంగం, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కమలం పువ్వు గుర్తును ఆదరించి గెలిపించాలి

*భూపాలపల్లి, నవంబర్07, ప్రభాతవార్త*

దేశంలో సుస్థిర పాలన అందిస్తున్న మోడి పాలన చూసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ఓటర్లను కోరారు. భూపాలపల్లి పట్టణంలో పట్టణ అద్యక్షుడు సామల మదుసూదన్‌రెడ్డి ఆద్వర్యంలో ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్ సమక్షంలో సుభాస్‌కాలనీ తదితర ప్రాంతాల్లో చందుపట్ల కీర్తిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గం నుండి ఆడబిడ్డను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే అన్ని వర్గాల ప్రజలతో పాటు మహిళల సమస్యలను పరిష్కరించుటకు కృషిచేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మహిళలు, యువకులు బీజేపీలో చేరారు. ఈ ప్రచారంలో



నాయకులు ఎరుకల గణపతి, దొంగల రాజేందర్, వేశాల సత్యవతి, దొంగల రాజేందర్, తుమ్మేటి రాంరెడ్డి, కోరే సుధాకర్, కరివేద మనోహర్‌రెడ్డి, ఊరేటి మునేందర్‌రెడ్డి, మందల రఘునాథ్‌రెడ్డి, అజ్మీర సునిత, భాగ్య, గీస సంపత్, బోరం రాజయ్య, వెంకట్రామిరెడ్డి, కంబాల రాజయ్య, నాంపల్లి కుమార్, రాజ్‌కుమార్, నితిన్, సాయి ప్రదీప్‌రెడ్డి, నాగరాజు, రాణి, తాండ్ర హరీష్, సిల్వర్ కార్తీక్, కొనుగంటి నాగరాజు, అర్జున్, ఆకునూరి సారయ్య, వైనాల నారాయణ, అమ్ముల సంతోష్, పాసికంటి రాజేందర్, రాజు, అనిల్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటికే 1వ గని వద్ద ఓటరు అవగాహన కార్యక్రమం

*భూపాలపల్లి, నవంబర్07, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సింగరేణి కార్మికులకు ఓటరు అవగాహన కార్యక్రమంను చేపట్టారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ అనిల్‌కుమార్‌లు గని ఆవరణలో కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో ఓటు హక్కు తక్కువగా ఉంటుందని ఓటింగ్ శాతంను పెంచటానికి కార్మికులు ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ముఖ్యమైన ప్రక్రియ అని దాన్ని వినియోగించుకోవటం ప్రతి ఒక్కరి భాద్యత అని అన్నారు. అనంతరం కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ వెంకట్రావ్, సంక్షేమాధికారి సాధన్, రక్షణ అధికారి పాండే, అధికారులు సాగర్, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న వేలం

*భూపాలపల్లి, నవంబర్07, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి ఆలయంకు చెందిన పూజ సామానులను విక్రయించటం కోసం ఈనెల 15న బహిరంగ వేలం నిర్వహించటం జరుగుతుందని ఆలయ కమిటీ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఒక సంవత్సరం పాటు నిర్వహణ కోసం ఈనెల 15న ఉదయం 10 గంటలకు కమిటీ ఆద్వర్యంలో వేలం పాట నిర్వహిస్తున్నందున ఆసక్తి కలిగిన వారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## రమణన్న గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

*భూపాలపల్లి, నవంబర్07, ప్రభాతవార్త*

భూపాలపల్లి పురపాలక సంఘం పరిధిలోని 2వ వార్డు ఫక్కీర్‌గడ్డ, ఆకుదారివాడలలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఆద్వర్యంలో మంగళవారం రమణన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కౌన్సిలర్ ఆకుదారి మమత రాయమల్లు, బిఆర్ఎస్ నాయకులు బుర్ర రాజుగౌడ్, కోల రాయమల్లు, కాసగోని సమ్మయ్య, మాచర్ల నర్సయ్య, చిదురాల మల్లయ్య, చిన్నాల ప్రవీణ్, పెద్దిరెడ్డి జనార్ధన్, బుర్ర అశోక్‌గౌడ్, మనోజ్ గౌడ్, సెగ్గెం శంకర్, రాజేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ టీపీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు

*భూపాలపల్లి, నవంబర్07, ప్రభాతవార్త*



ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ టీపీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ ప్రకటించారు. జిల్లా కేంద్రంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ టీపీ ఈ ఎన్నికల్లో పోటీచేయటం లేదని, కేసిఆర్ పాలనను అంతం చేయటం కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దుతు ఇస్తుందని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, సంతోష్, తిరుపతిరావు, కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం

*భూపాలపల్లి, నవంబర్07, ప్రభాతవార్త*



త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజేపీ పార్టీలను చిత్తుగా ఓడించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక పిలుపు ఇచ్చింది. భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతతత్వం, రాష్ట్రంలో నియంతృత్వం రాజ్యమేలుతుందని, దేశానికి ప్రమాదకరంగా మారాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాధించుకోవాలనే తపనతో 1200 మంది విద్యార్థులు బలిదానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యమ పార్టీగా చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ప్రజల హక్కులను, ఆకాంక్షలను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలతో నిర్మించుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు పగుళ్ల ఏర్పడగా మానవ తప్పిదంగా భావించి, ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాద్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు కర్ణాటక సమ్మయ్య, కామెర గట్టయ్య, పీక కిరణ్, రత్నం కిరణ్, చల్లగురుగుల సంజీవ్, అక్కల బాపు, వావిలాల లక్ష్మణ్, శ్రీధర్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు జిల్లా కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, నవంబర్07, ప్రభాతవార్త*





జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పిఆర్‌టియు తెలంగాణ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. పట్టణంలో మంగళ వారం జిల్లా పిఆర్‌టియు సమావేశం నిర్వహించగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అద్యక్షులుగా రాచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పసుల శంకర్, జిల్లా సహాద్యక్షులగా మంద రమేష్, ఉపాద్యక్షులుగా ఏల్పుల సాగర్, మంగళపల్లి చిరంజీవి, బండారి కుమారస్వామి, ఎస్ కరుణశ్రీ, కార్యదర్శులుగా మేకల సంతోష్‌కుమార్, కురుసం అశోక్, గంట రామకృష్ణ, భూక్య మంజుల, సోషల్ మీడియా కన్వీనర్‌గా పెంటి శ్యాంకుమార్‌లను ఎన్నుకున్నారు. రాష్ట్ర, జిల్లా నాయకులు మన్నె చంద్రయ్య, కురుమ పున్నంచందర్, గుబురే లక్ష్మి, నేతి మహేందర్, పోరిక రామన్న నాయక్, వాంకుడోత్ జ్యోతి, తాడిచర్ల రవి, వెంకటేష్, ఈశ్వరాచారి, రమేష్, భాస్కర్‌గౌడ్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో కానరాని అభివృద్ధి

### అభివృద్ధి పేరుతో అవినీతి అక్రమాలే మిగిలాయి

### వేల కోట్లు పేపర్‌పైనే చూపిస్తున్న ఎమ్మెల్యే

### టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్

*వరంగల్ నవంబర్ 07 ప్రభాతవార్త:*

కాకతీయులు రాజ్యం ఏలిన వరంగల్ తూర్పు నియోజవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అవినీతి అక్రమాలే కనిపిస్తున్నాయని అభివృద్ధి ఎక్కడ లేదని టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్ అన్నారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ అధికార బిఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. టిడిపి హయాంలోనే ఖిలావరంగల్ కోట అభివృద్ధి చెందిందని గుండు చెరువులో బోటింగ్, ప్రత్యేక గార్డెన్ ఇప్పటి వరకు అదే అభివృద్ధి చూపిస్తున్నారని హెద్దేవ చేశారు. వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన తూర్పు ఎమ్మెల్యే నరేందర్ నీ ఇంటి ముందే ఏడాదిగా అండర్ డ్రైనేజి పనులు ఎందుకు నిలిచి పోయాయాని ప్రశ్నించారు. చిన్న చిన్న వర్షాలకే నీ ఇంటితో పాటు తూర్పు డివిజన్లలో వందల కొద్ది ఇండ్లు ఎందుకు నీట మునుగు తున్నాయని అన్నారు. నువ్ చేసిన అభివృద్ధి పేపర్లపైనే కనిపిస్తదా సూక్ష్మ రూపంలోనే కాదు బూతద్దాలు వెట్టి వేదికినా కనిపించదా అని నీలదీశారు. అభివృద్ధి అంటే పోలీసుల పహారాలో సంక్షేమ పథకాలు కార్యకర్తలకు అనుచరుకు పంచుకోవడం కాదు అసలు లబ్దిదారులకు అందాలని అన్నారు. నువ్ కొట్లాడి తెచ్చిన మూడువేల కొట్ల రూపాయల అభివృద్ధి ఎక్కడ చేసావో ప్రతీ పక్షాలకు చెప్పక పోయినా పర్వాలేదు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు భాహిరంగంగా శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ టిడిపి అధ్యక్షులు సిరబోయిన రాజు, 42వ డివిజన్ అధ్యక్షులు బజ్జూరి వీరేశం, 32వ డివిజన్ అధ్యక్షులు గుర్రపు నర్సయ్య, టిడిపి నాయకులు కంద్రాతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన ఆటో యూనియన్ సంఘం

*ఖిలావరంగల్ నవంబర్ 07 ప్రభాతవార్త:*

గ్రేటర్ వరంగల్ పరిదిలోని నగర పాలక సంస్థ నాయుడు పంపు ఏరియాలోని రామసురేందర్ ఆటో యూనియన్ అడ్డా నాయకులు రామ సంధీప్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ సమక్షంలో పార్టీలో చేరి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పులో ప్రతి డివిజన్ అభివృద్ధి చేశానని గుడిసె వాసులకు మాట ఇచ్చినట్లుగా కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించానని అన్నారు. గుడిసెలు వేసుకున్న కాలనీలు అప్పుడు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఉలా ఉన్నాయో కాలనీ ప్రజలు ఆలోచించాలని రాబోయే రోజుల్లో రామ సురేందర్ నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తానని హీమీ ఇచ్చారు. కాలనీ వాసులకు ఆటో యూనియన్ అడ్డాకు అండగా ఉంటానని రాబోవు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ సురేందర్, ఆటో యూనియన్ అధ్యక్షులు కోట విజయ్ కుమార్, కార్యదర్శి సింగారపు సదానందం, కోశాదికారి మిట్టపల్లి రమేశ్, ఉపాధ్యక్షులు చిదురాల ముఖేశ్, పూల రాకేశ్, సహాయకార్యదర్శులు సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతోనే పార్టీ టికెట్: రామచంద్రునాయక్

**-నెహ్రూనాయక్, ఇతరులను కలుపుకొని పోతా**

**-నేడు నామినేషన్ వేస్తా**

*కురవి, నవంబర్7, ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ మంగళవారం కురవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సాంప్రదాయం ప్రకారం వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, రమేష్, శ్రీనివాసులు, అబిలాష్, విజయ్, రవితేజ, పూణ్యమూర్తిలు పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రాంచంద్రునాయక్ మాట్లాడుతూ.. తనకు టికెట్ రాకూడదని అనేక మంది కుటిల ప్రయత్నాలు చేశారని కురవి వీరభద్రుని అనుగ్రహం, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం ఉండడం వల్లనే తనకు టికెట్ వచ్చిందని అన్నారు. నియోజకవర్గ నాయకులు మాలోతు నెహ్రునాయక్, ఇతర పార్టీ పెద్దలను, సీనియర్ నాయకులను కలుపుకొని పోతానని తెలిపారు. ఈ ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండని అభివృద్ధిలో డోర్నకల్ నియోజకవర్గాన్ని పరుగులు పెట్టిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే డోర్నకల్‌లో అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ




ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఆయన వెంట నారాయణ రాజేంద్రకుమార్, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, అంబటి వీరభద్రంగౌడ్, నర్సయ్య, వీరభద్రం, వీరన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుంది -వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్రంలో కాంగ్రెస్‌గాలి వీస్తుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రెడ్యాల, కంబాలపల్లి, నడివాడ, సికింద్రబాద్‌తండా, పూరితండా, వేంనూరు, లక్ష్మీపురం, ఉత్తరతండా, బ్రహ్మణపల్లి, కొమ్ముగూడెం తదితర గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్‌లో భారీగా చేరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో గత 10సంవత్సరాల నుండి కేసీఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తున్నారని విసిగుచెందిన ప్రజలు రాబోయే రోజుల్లో తగిన బుద్ధిచెబుతారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలను భర్తీ చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆయా గ్రామాల నుండి సుమారు 500మంది కాంగ్రెస్‌లో



చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, వెల్దండి వెంకట్‌రెడ్డి, ఎసొల్ల లింగన్న, నరేష్, మనోజ్, నగేష్, నర్సింగ శ్రీనివాస్, యువకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

*డోర్నకల్, నవంబర్7, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. కాంగ్రెస్ అదిష్టానం డోర్నకల్ సీటు కేటాయించడంతో డోర్నకల్‌లోని బంకత్సింగ్ తండాలోని ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్యా ఆశీస్సులు తీసుకొని ప్రచారాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ప్రధాన వీదిలో ర్యాలీ నిర్వహించి మసీదు సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గ కేంద్రాన్ని రెడ్యానాయక్ పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. మున్సిపాలిటి అభివృద్ధికి నోచుకోలేదని, మోడల్ మార్కెట్, అంబేద్కర్ భవనం తదితర అనేక సమస్యలు ఉన్నాయని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డోర్నకల్ అత్యంత వెనుకబడిందన్నారు. వందలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జనసంద్రంగా మారిన డోర్నకల్‌ను చూసి స్థానికులు సైతం ఆశ్చర్యపోయారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. నెహ్రునాయక్‌కు తనకు ఎలాంటి బేదాభిప్రాయాలు లేవని కలసి ప్రచారం చేసి కాంగ్రెస్‌ను గెలిపించుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో భారీగా చేరగా వారికి



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సుమీర్ చందుజైన్, భీమానాయక్, వెంకటేశ్వర్లు, అందనాలపాడు రాము, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియంత నిరంకుశ పాలన అంతమే లక్ష్యం

*గార్ల, నవంబర్7 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, నియంత నిరంకుశ కుటుంబ పాలన అంతమే లక్ష్యంగా చరమగీతం పాడేవరకు నిద్రపోమని ఉద్యమకారులు అన్నారు. మంగళవారం స్థానిక వర్తకసంఘ భవన్‌లో మండంలోని ఉద్యమకారులు సమావేశమై బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించుటకు కృషి చేయాలని తీఅర్మాణం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఉద్యమకారులు కీలకపాత్రపోషించి ఎందరో ప్రాణత్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను పక్కనపెట్టి ఒక్క కేసిఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు. 33జిల్లాలలోని ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసి వారిబ్రతుకులను బతికుండగాను సమాధి చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న అసెంబ్లి ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల ఓటమే ఏకైక లక్ష్యంగా ఉద్యమకారులు పనిచేశారని తెలిపారు. ఉద్యమకారులకు కాంగ్రేస్‌పార్టి 250గజాల ఇంటిస్థలాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ హామీతో ఆదిశగా ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రేస్‌పార్టి గెలుపే లక్ష్యంగా



శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఉద్యమకారులు అన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారులు టిఆర్ఎస్ మండల మాజి అద్యక్షులు శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, టిఆర్ఎస్వి మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి తోడేటి శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్దయర్శి కొమ్మరాజు జగదీష్, మండల ఉద్యమకారులు, తదితరులున్నారు.

## క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహన కలిగిఉండాలి

*గార్ల, నవంబర్7 ప్రభాతవార్త:*

పాఠశాల దశనుండియే బాలికలు క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహణ కలిగి ఉండాలని గార్ల2 ఎంఎల్‌హెచ్‌పి కె.అనిలా అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో ఆయుస్మాన్ భారత హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్2 ఆద్వర్యంలో ప్రధానోపాద్యాయురాలు కోటేశ్వరీ అద్యక్షతన అవగాహన కార్యక్రమం చేపట్టారు. జన్యువులలో ఉత్పరివర్తనాల, మార్పుల వలన సాధారణ రొమ్ముకణాలు క్యాన్సర్ కణాలుగా అభివృద్ధి చెందడానికి కారణం అవుతాయన్నారు. ఈక్రమంలో రొమ్ము భృగంలో వాపురావడం గాని రంగులో మార్పులు గమనిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.



ముందస్తుగా వ్యాధిని గుర్తించడం వలన ఆరోగ్యాన్ని కాఆపడుకోవడానికి సులభంగా ఉంటుందని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు డి.కోటేశ్వరీ, ఏఎన్ఎంలు పార్వతి, పద్మ, ఉదయ, ఉపాద్యాయురాలు, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## సమసమాజ స్థాపనకై పోరాడాలి



*మహబూబాబాద్, నవంబర్7, ప్రభాతవార్త*

సమసమాజ స్థాపనకై నేటి యువత పోరాడాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు విద్యార్థి అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జార్జిరెడ్డి ఉద్యమ పటిమను పుణికిపుచ్చుకొని ఎందరో విద్యార్థులు అమరులు అయ్యారన్నారు. విద్యార్థి లోకాన్ని చైతన్యపరిచే క్రమంలో హక్కుల సాధనకై జరిగిన పోరాటంలో తమ జీవితాలను పణంగా పెట్టారన్నారు. విద్యార్థుల సమస్యలపై పిడిఎస్‌యు నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈ నెల 5 నుండి 11వరకు సంస్మరణ వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్, రాంబాబు, సౌజన్య, అఖిల, స్వప్న, స్వర్ణ, మధు, శివాజీ, రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మానుకోట కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా వెంకటేశ్వరచారి



*మహబూబాబాద్, నవంబర్7, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పట్టణంలోని గుమ్ముదురుకు చెందిన ఆరేంద్ర వెంకటేశ్వరచారిని నియమిస్తున్నట్లు జిల్లా పిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వెంకటేశ్వరచారికి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వెంకటేశ్వరచారి మాట్లాడుతూ.. గత 20సంవత్సరాలుగా జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి ఆహర్నిశలు కృషిచేసినందున నా సేవలను గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డికి, టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, జిల్లా ఎస్టిసెల్ అధ్యక్షుడు బొడ రవినాయక్, బిసి నాయకులు సంపంగి రామచంద్రు, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పొతరాజు రాజు, పట్టన ఓబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, గుమ్ముదూరు ప్రాంత కాంగ్రెస్‌పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ గెలుపు కోసం కృషిచేస్తానన్నారు.


## 9,10న జిల్లా స్థాయి కళా ఉత్సవాలు

*మహబూబాబాద్ రూరల్, నవంబర్7, ప్రభాతవార్త*

జిల్లాస్థాయి కళా ఉత్సవాలు 2023-24పోటీలను ఈ నెల 9,10వ తేదీల్లో జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9,10వ తరగతి చదివే విద్యార్థులతోపాటు ఇంటర్మిడియెట్ చదివే విద్యార్థులు అర్హులని పెర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, మోడల్, కెజిబివి పాఠశాలలకు వేరువేరుగా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జానపద, క్లాసికల్ పాటలు, వాయిద్యం, డ్యాన్స్, విజువల్ ఆర్ట్స్, బొమ్మల తయారి, డ్రామా తదితర విభాగాలపై పోటీలు జరుగుతాయన్నారు. పూర్తి వివరాలకు ఏసిజి మందుల శ్రీరాములు, కో కన్వినర్ సామ్సన్ సుధాకర్‌లను చరవాణిలు 9849761012, 9052980678 ద్వారా సంప్రదించాలన్నారు.

# మాజీ పిఏసిఎస్ చైర్మెన్,సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

నెల్లికుదురు, నవంబర్ 11, ప్రభాతవార్త
మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ చైర్మెన్ పోనుగోటి రామారావు,ఎర్రబెల్లిగూడెం గ్రామ సర్పంచ్ బొమ్మెర అశోక్‌గౌడ్‌తోపాటు అనేక మంది బిఆర్ఎస్ పార్టీని వీడి, ఎర్రబెల్లిగూడెంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా,వారికి పార్టీ కుండువ కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన సందర్భంగా మాజీ పిఏసిఎస్ చైర్మెన్ రామారావు, సర్పంచ్ బొమ్మెర అశోక్‌గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీలు అందుబాటులో ఉండి వారి అవసరాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు.ప్రజలకు అవసరమైన విద్య,యువతకు ఉద్యోగాలు,ఇండ్లు ఇలా ప్రతి ఒక్కటి కేవం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందని నేడు ప్రజలు విశ్వసిస్తున్న క్రమంలో,ప్రజలను తమవంతుగా అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని భావించిన తాము కాంగ్రెస్‌లో చేరామని,తనతో పాటు గ్రామానికి చెందిన నన్ను అభిమానించే వందలాది మంది నాతో కాంగ్రెస్ పార్టీలో ఉప సర్పంచ్ శివరాత్రి సుధాకర్,వార్డు సభ్యులు కందగట్ల రాజశ్రీ,బోగ కుమారస్వామి,బందారి ఉప్పలయ్య, గాదే యాకయ్య,వంగాల శ్రీలత, శీలం మౌనిక,మేఖల సరిత,కందుల సునితలతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు చేరినందుకు వారి అభివృద్ధి కొరకు ఆహోర్నిషలు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, ఎర్రబెల్లిగూడెం కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పల్లె యాకయ్య,ఉపాధ్యక్షులు శీలం మదు,గౌరవ అధ్యక్షులు కిషన్‌రావుతోపాటు పలువురు పాల్గొన్నారు.



తొర్రూరు వార్త

## స్వతంత్ర అభ్యర్థిగా మాధవపెద్ది వెంకటరెడ్డి నామినేషన్

పాలకుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త :




జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా స్వతంత్ర అభ్యర్థిగా మాధవ పెద్ది వెంకట్‌రెడ్డి మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్ నామినేషన్ దాఖలు చేశారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

తొర్రూరు రూరల్, నవంబర్7, ప్రభాతవార్త



ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని డాక్టర్ రాజ్‌కుమార్, కొమ్మనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్యలు అన్నారు. మంగళవారం కొమ్మనపల్లిలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాద్య రమేష్, పంచాయితీ సెక్రటరీ లెనిన్, ఏఎన్ఎం శారద, ఆశావర్కర్ నీల, అంగన్వాడీ టీచర్ సునిత, ఆయా గుమ్మి, ప్రజలు పాల్గొన్నారు.

## బిసి సునామి పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

తొర్రూరు రూరల్, నవంబర్7, ప్రభాతవార్త
పాలకుర్తి బిసి సునామిపార్టీ అభ్యర్థిగా చీకటి భూపాల్‌గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అఖిలభారత వెనుకబడిన ప్రజల సునామిపార్టీ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం నాంచారిమడూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిసిలు ఐక్యతతో రాజ్యాధికారం చేపట్టే దిశగా బిసిల కోసం భూపాల్‌గౌడ్‌పార్టీని స్థాపించి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డారన్నారు. గురువారం రోజున పాలకుర్తిలో నామినేషన్ వేయడానికి వస్తున్నారని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నక్క శ్రీనివాస్, బొమ్మెర ఎల్లాగౌడ్, ఎల్లయ్య, సాయి, యాకయ్య, లక్ష్మినారాయణ, మహేందర్, నందనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి నుండి ఎర్రబెల్లిని తరిమికొట్టాలి

తొర్రూరు రూరల్, నవంబర్7, ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును పాలకుర్తి నుండి తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి అనుమాండ్ల ఝాన్సీ యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొమ్మనపల్లితండా, చింతలపల్లి, జికెతండా, అమ్మాపురం, గుర్తూరు, సోమారం గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్– పల్లెపల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలోభాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్విని‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో దయాకర్‌రావును తరిమికొట్టేందుకు ప్రజలందరు నడుం భిగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలు సమీపిస్తున్నందున పట్టుదలతో కృషిచేసి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సంచు సంతోష్, వర్కింగ్ ప్రసిడెంట్ మేకల కుమార్, అమ్మాపురం ఎంపిటిసి ముద్దం విక్రమ్‌రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ కాటం మల్లారెడ్డి, మహబూబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

తొర్రూరు రూరల్, నవంబర్7, ప్రభాతవార్త
మండలంలోని వెలికట్ట గ్రామంలో దొడ్డ వినయ్‌బాబు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తిలో ఎర్రబెల్లిని ఓడించడానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉపసర్పంచ దీకొండ యాకన్న, వెంకన్నగౌడ్, మడిపెద్ది సారయ్య, గొల్లపల్లి మహేష్, యాకుబ్‌తో సహా 160మంది చేరినట్లు తెలిపారు. దీకొండ శ్రీనివాస్, సునితరాజేందర్, బందు వెంకన్న, సంజీవ, జంపయ్య, మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గౌడసంఘం మండల అధ్యక్షుడుగా తాళ్లపల్లి జగన్నాథం

చిల్పూర్, నవంబరు 7 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన తాళ్లపల్లి జగన్నాథంను గౌడసంఘం చిల్పూర్ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు జనగామ జిల్లా గౌడసంఘం అధ్యక్షులు గడ్డం రాజు నియామక పత్రాన్ని మంగళవారం అందచేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ చిలుకూరు మండల గౌడ సంఘానికి అందుబాటులో ఉంటానని, కార్యక్రమాలను గౌడసంఘాలకు అందచేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

పెద్దవంగర, నవంబర్7, ప్రభాతవార్త



మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన 213మంది నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నుండి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి ఝాన్సీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్‌లో చేరిన నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ బానోత్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు సుదగాని ఎలేంద్రసంపత్, ఆలకుంట్ల వెంకటమ్మకొమరయ్య, మాజీ సర్పంచ్‌లు శివరాత్రి ఉప్పలయ్య, మైలపాక సోమలక్ష్మివెంకటసోములు ఉన్నారు. సీనియర్ నాయకులు కుందూరు మదన్‌మోహన్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు రాసాల కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఒరుగంటి సతీష్, పన్నీరు వేణు, వెంకన్న, కర్తీక్, చంద్రు, రాంచరణ్, భాస్కర్, రాంచరణ్, నరేష్, మహేష్, అశోక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త

ఓటర్‌జాబితాలో నమోదై ఉన్న ప్రతి ఓటరు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్‌లు కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఓటరు అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దన్నారు. ప్రతి విద్యార్థి ఓటు హక్కు వినియోగంపై తమ తల్లిదండ్రులకు



వివరించాలన్నారు. మరో 20 మందికి కూడా అవగాహన కలిగించాలన్నారు. ఓటర్లను ఎవరైనా ప్రలోభాలకు, ఒత్తిళ్లకు గురి చేస్తున్నట్లుగా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా లేదా 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని కోరారు. వృద్ధులకు (80 యేళ్ల పైబడినవారికి) వారు తమ ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరిగిందని, దీనిని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ అవగాహన సమావేశంలో ఎపిఎం రవీందర్, ఎంపిఓ చంద్రమోహన్, వివిధ శాఖల అధికారులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఏజెన్సీ పోలీస్‌స్టేషన్లు సందర్శించిన ఎస్పీ



గూడూరు/గంగారం, నవంబర్ 7, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గూడూరు పోలీస్ సర్కిల్‌లోని గూడూరు, కొత్తగూడ, గంగారం పోలీస్‌స్టేషన్లను మానుకోట ఎస్పీ సంగ్రాంసింగ్ పాటిల్ మంగళవారం సందర్శించారు. ఆయా మండలాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమస్యాత్మక ప్రాంతాల పోలింగ్ కేంద్రాల నిర్వహణపై పలు సూచనలు జారీచేసారు. ఏజెన్సీలో ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. గంగారం పోలీస్‌స్టేషన్ తనిఖీ సందర్భంగా ఎస్పీ రికార్డులను పరిశీలించారు. ప్రాంగణంలో మొక్కలు నాటి స్టేషన్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. మండలంలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి వసతులు, భద్రత కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు జారీ చేసారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పి సత్యనారాయణ, గూడూరు సిఐ ఫణిధర్‌లతో పాటు ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు రాణాప్రతాప్, నగేష్, దిలీప్ పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

గంగారం, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని జంగాలపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఈ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసీ ఈసం రమ, వైస్‌ఎంపిపి ముడిగ వీరభద్ర, ధనసరి సారయ్య, భూక్య బాలు,



పెనక పురుషోత్తం, రవి, మూడిగ విజయ్, ఈసం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దత్తత గ్రామంలో బిఆర్ఎస్‌కు రాజీనామాలు



కేసముద్రంరూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త

కేసముద్రం మండలంలోని ఎమ్మెల్యే దత్తత గ్రామమైన ఉప్పరపల్లిలో ఉద్యమకారులు, ముఖ్య కార్యకర్తలు, మాజీ పంచాయతీ పాలకులతో సహా 50మంది బిఆర్ఎస్ పార్టీకి మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకై కేసిఆర్ పిలుపు మేరకు అనేక ఉద్యమాల్లో పాల్గొని కేసులపాలై ఆర్థికంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం సాదించుకున్న తర్వాత శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపిస్తే మాకు కనీసం పార్టీలో సముచిత స్థానం కల్పించలేదని, ప్రభుత్వ పథకాలకు నోచుకోలేదన్నారు. రాజీనామ చేసిన వారిలో మాజీ గ్రామపార్టీ అధ్యక్షుడు శాగంటి రాములు, మాజీ వార్డు సభ్యులు ఆవుల లింగయ్య, మండల రైతుబంధు సమితి సభ్యులు ఏర్పుల వెంకన్న, అల్లి రమేష్, ఏర్పుల మహేందర్, మండల సాంబయ్య, రాజు, చంద్రయ్య, మల్లయ్య, వెంకన్న, రాజు, ప్రసాద్, రాంబాబు, ఒర్సు రాజు, నవీన్, ముఖేష్‌లతో పాటు మరికొంతమంది ఉన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్

### రూ.50 వేలు ఆర్థికసాయం అందజేత



గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు గ్రామ సర్పంచ్ నలమాస వెంకన్న ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులర్పించారు. భార్యా పిల్లలను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారికి రూ.50వేలు ఆర్థికసాయమందించారు. ఆయన వెంట చల్ల వెంకటరెడ్డి, పొనుగంటి వీరస్వామి, పెదకాసు కుమారస్వామి, నగేష్ తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా గురుకులంలో కళ ఉత్సవ వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురు కులంలో మంగళవారం కళ ఉత్సవ వేడుకలు నిర్వహించారు. మండల స్థాయిలోని 9 నుండి 12 తరగతుల



విద్యార్థులకు గాత్రసంగీతం, జానపదం, వాయిద్యం, సంగీతం, నృత్యాలు వంటి పది అంశాలపై పోటీలు నిర్వహించగా బాలికలు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఒక్కో విభాగం నుండి ఒక్కొక్కరు విజేతలుగా నిలువగా వారంతా ఈ నెల 9, 10వ తేదిల్లో జిల్లా స్థాయి వేడుకల్లో పాల్గొనడం జరుగుతుందని ఈ వేడుకల ఇంచార్జి ఎం.పావమ్మ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, కాంప్లెక్స్ హెచ్ఎం ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు రవి, సంతోష్‌కుమార్, రవీందర్, సరిత, శైలజ, తేజస్విని, మాధవి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## తునికాకు కూలీలకు న్యాయం చేయాలి

గంగారం, నవంబర్ 7, ప్రభాతవార్త

తునికాకు కూలీలకు బోనస్ డబ్బు చెల్లింపు విషయంలో తగు న్యాయం చేయాలని మండలంలోని కొడిశలమిట్ట గ్రామ తునికాకు కూలీలు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం గంగారం ఎంపిడిఓ, తహసిల్దార్‌లకు వినతిపత్రాలు అందజేసారు. ఈ విషయంలో కూలీలకు న్యాయం చేయలేని సంబంధిత అధికారులను విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. తమ సమస్యకు పరిష్కారం చూపకుంటే అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరిస్తామని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ



దుగ్గొండి, నవంబర్ 7, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన కొటగిరి బలరాములు అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. మృతుడి పార్థీవ దేహానికి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడికి కుమారుడు కూతురు ఉన్నారు. ఈ పరామర్శలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ తోటకూరి రాజు, మాజీ సర్పంచ్ ఆరెల్లి చందన నరేందర్, నాయకులు కూస రమేష్, గుండెకారి రవికుమార్, బూర చందుగౌడ్, తొగరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రావు పద్మ

ప్రభాతవార్త- బాలసముద్రం:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం నామినేషన్ దాఖలు చేయడానికి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. ఆమె వెంట హనుమకొండ పశ్చిమ బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

మొదటి పేజీ తరువాయి :

అవగాహన కార్యక్రమం మంగళ వారం సమీకృత జిల్లా అధికారుల కార్యా లయ సముదాయం ఎన్ఐసి హాలలో జిల్లా సంక్షేమ అధికారి మధురిమ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నవంబర్ 30న జరుగబోయే శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని హన్మ కొండ జిల్లాలోని పశ్చిమ మరియు పరకాల నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియో గించు కోవాలని, ముఖ్యంగా దివ్యాంగులు వయో వృద్ధులు ఓటు హక్కు వినియోగించుటకు ప్రత్యేక సదుపాయాలు కల్పించినామని, ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులు మరియు వయో వృద్ధులకు వీలుగా ర్యాంపులు ఏర్పాటు చేయడం జరి గిందని, దివ్యాంగులను, వయోవృద్ధులను ఇంటి నుండి పోలింగ్ బూత్ వరకు తీసుకురావడానికి వాలంటీర్లను నియ



మించడం జరిగిందని, రాలేని పరిస్థితి ఉన్న వారికి రవాణా సౌకర్యం కూడా కల్పించామని, అందులకు బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్‌ను అందుబాటులో ఉంచడం జరగిందని, మానసిక దివ్యాం గుల కోసం సహాయకులను ఏర్పాటు చేశామని, అయితే ఒకరికి ఒక వ్యక్తి మాత్రమే సమాయం చేసే విధంగా చర్యలు తీసుకున్నామని సంబంధిత అధి కారులు, లైజన్ అధికారులు ఓటు శాతం పెంచుటకు తగు చర్యలు తీసుకో వాలని, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాల ద్వారా ఏర్పాట్లను పరిశీ లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఏ శ్రీనివాస కుమార్, మెప్మా పీడీ భద్రు, అదనపు డిఆర్డీవో శ్రీనివాస్ రావు, సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ కె.అనితారెడ్డి, సూప రిండెంట్ లక్ష్మీకాంతరెడ్డి, ఐసిపిఎస్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, డిపిఎం స్వప్న మాధురి, మరియు జిల్లాలోని స్పందన, బన్ను, అసుంతా, ఆశా నిలయం, నవ్యశ్రీ మహిళ సొసైటీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఏడు నామినేషన్లు దాఖలు

మొదటి పేజీ తరువాయి :

అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. దాఖలైన నామినేషన్ల వివరాలను ఆయన తెలిపారు. జనగామ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి నాలుగు నామినేషన్లు, పాలకుర్తి నియోజక వర్గం నుంచి ఒక నామినేషన్, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు నామి నేషన్లను సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు స్వీకరించారని ఆయన తెలిపారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి రెండుసెట్లు నామినేషన్ దాఖలు చేయగా, స్వతంత్ర అభ్యర్థి సాదం మదన్‌మోహన్, రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ) మంతెన నరేష్, ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థి గంధమల్ల ఇస్తారి నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా మాధవరెడ్డి వెంకట్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర, ఆమ్ ఆద్మి పార్టీనుంచి ఆర్‌నేని ప్రేమ్‌రెడి రిపిక నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య తెలిపారు. మొత్తం నాలుగు రోజుల వ్యవధిలో వివిధ పార్టీల నుంచి స్వతంత్ర



అభ్యర్థులనుంచి 17నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు.

## ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావివ్వద్దు

మొదటి పేజీ తరువాయి :




ప్రక్రియ ప్రారంభమైనందున తగు విధంగా భద్రతా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయన మాట్లాడుతూ మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో ములుగు పోలీస్, సిఆర్పీఎఫ్ బలగాలతో పటిష్టమైన భద్రత ఏరా ్పటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నిక ప్రక్రియను నిష్పక్షపాతంగా స్వేచ్ఛగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా మందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి అశోక్ కుమార్, అదనపు ఎస్పీ సదానందం, డిఎస్‌పి ములుగు రవీందర్, సిఐ రంజిత్ కుమార్, ఎస్సైలు, సిఐలు పాల్గొన్నారు.

## నాకోసం 20 రోజులు కష్టపడండి

**5సంవత్సరాలు పాలేరుగా పనిచేస్తా : ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్**

నర్సింహులపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



డోర్నకల్ నియోజవర్గ బిఆర్ ఎస్ నాయకులారా నాకోసం 20 రోజులు కష్ట పడండి, నేను గెలిచి మీకోసం 5సంవత్స రాలు పాలేరుగా పనిచేస్తానని డోర్నకల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ సమక్షంలో స్వగ్రామం ఉగ్గంపెల్లిలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన మాట్లా డుతూ రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, కేసిఆర్ ప్రవేశపెట్టిన మెనిపెస్టోను ఇంటింటికి ప్రచారంగా తీసుకెళ్ళి గెలుపుకై కృషిచేయాలన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే మీదగ్గరు వచ్చి మాయమాటలు చెప్పె కాంగ్రేస్, బిజేపి నాయకుల మాటలు నమ్మొద్దని సూచించారు. కాగ కాంగ్రేస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పడమటి గూడెం యూత్ గ్రామపార్టీ అద్యక్షులు మహిపాష, సినియర్ నాయకులు రమేష్, సోమయ్య, తేజావత్ వెంకన్న, యాకన్న తది తరులు చేరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు వెంకట్‌రెడ్డి, రమేష్ రెడ్డి, మంచాల శ్రీశైలం, ఎంపిటీసి మధు, వెంకన్న, లింగయ్య, వీరు నాయక్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి**

రాయపర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని కేశవపురం జెగ్గే తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు లకావత్ గంగమ్మ మంగళవారం టిఆర్ఎస్ పార్టీలో చేరగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పున్నమయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నడికూడ చెక్‌పోస్టు తనిఖీ చేసిన కలెక్టర్

నడికూడ, ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలోని పోలీస్ చెక్ పోస్టును మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జాయింట్ కలెక్టర్ మహేందర్‌జితో పరిశీలించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని సిబ్బందికి ఆదే శించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా నగదు తీసుకెళ్ళినా సరైన ఆధార పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నిబందనలు పాటించాలన్నారు.

## కాంగ్రెస్‌కు బలరాంనాయక్ గుడ్‌బై..?

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్



కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు పోరిక బలరాంనాయక్ ఆ పార్టీకి రాజీనామ చేసే యెచనలో ఉన్నట్లుగా తెలిసింది. మహబూ బాబాద్ కాంగ్రెస్ అభ్యర్దిగా తనను ప్రకటిస్తారనుకుంటే అందుకు భిన్నంగా మరోకరికి ఇవ్వడంతో మనస్తాపం చెందిన బలరాం రాజీనామ చేయడమే ఉత్తమంగా భావించినట్లుగా తెలిసింది. 2018లో మహబూ బాబాద్ అసెంబ్లీ నుండి కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటీచేసి ఓటమి చెందిన బలరాంనాయక్ ఈసారి కూడా తనకు పోటీచేసే అవకాశం ఇవ్వాలని అదిష్టానాన్ని కోరడం జరిగింది. ఇదే క్రమంలో మహబూబాబాద్ ప్రాంతంలో తన అనుచర వర్గాన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం, అర్బన్ కార్యాలయాన్ని కూడా భారీ ఎత్తున ఏర్పాటు చేసుకోవడం ఈ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు తనకు అనుకూలమైన వారినే మండల అధ్యక్షులుగా ప్రకటించుకొని తనకే సీటు గ్యారెంటి అని ప్రజల్లో చెప్పుకొని తిరిగిన బలరాంనాయక్‌కు అదిష్టానం భారీ షాక్ ఇచ్చింది. ఇదే సమయంలో ఇల్లందు టికెట్ కోసం కూడా ప్రయత్నించి విఫలం చెందాడు. సోనిగాగాంధీ, రాహుల్‌గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితునిగా గుర్తింపు ఉన్నప్పటికీ సీట్ల విషయంలో అదిష్టానం తాము చేసిన సర్వే రిపోర్టులో వచ్చిన వారికే ఇచ్చామని చెబుతుంది. కాని బలరాంనాయక్ మాత్రం తనకు కావాలనే ఇవ్వలేదని అదిష్టానం వద్ద తన శక్తి సరిపోలేదనే భావనతో ఉన్న బలరాంనాయక్ రాజీనామ చేయడమే సరైందనే భావనలోఉండి ఒకటి, రెండు రోజుల్లో కాంగ్రెస్‌కు రాజీనామ చేసే యెచనలో ఉన్నట్లుగా అతని సన్నిహితులు తెలిపారు.

## ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**- నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- సుబేదారి:

ఒకసారి అవకాశం ఇవ్వండ అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని 59వ డివిజన్ ప్రజాదీవెన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అల్లిపుర మేయిన్‌రోడ్డు, ఎక్సైజ్‌కాలనీ, రోడ్ నెంబర్ 9, భవాని నగర్, ఇందిరానగర్, స్నేహనగర్, టెంపుల్ రోడ్ నంబర్ 12, వికాస్‌నగర్, భవానినగర్ సర్కిల్, శ్రీనివాసకాలనీ, సుమంగళి ఫంక్షన్‌హాల్ మీదుగా సాగి తిరుమల బార్ జంక్షన్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటు వరంగల్ పశ్చిమలు ప్రజలు మార్పు కోరు కుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. ఏ ఆకాంక్షలతోనైతే సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందో ఏ ఆకాంక్షలు నెరవేరకపోవడంతో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గద్దెదించుతున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని అన్నారు. వరంగల్ పశ్చిమ ప్రజలు ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ పాలనతో విసుగుచెందారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పి.రవి, కిరణ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ తోట ఏ.నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి, మహమ్మద్ మజ్హర్, జిల్లా మహిళా చైర్మన్ బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

